నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 15, మార్చి 2026 | 16 పేజీలు



## గ్యాస్ కొరత రాకుండా చర్యలు చేపట్టిన
# యాదగిరిగుట్ట దేవస్థానం



16లో



# ఎదురుచూపులు ఎన్నాళ్లు

- దరఖాస్తులకే పరిమితమైన పింఛన్ల మంజూరు
- నాలుగేళ్లుగా మంజూరుకు నోచని వైనం
- పింఛన్ల మంజూరుకు దరఖాస్తుదారుల డిమాండ్

2లో

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) నెలవారీగా ప్రభుత్వం చెల్లించే పింఛన్లపై ఎంతోమంది వృద్దులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులు ఆధారపడ్డారు. వృద్ధాప్యంలో ఏ పని చేయలేని వృద్ధులు పింఛన్లపై ఆధారపడ్డారు. కుటుంబాల పరిస్థితుల నేపథ్యంలో పింఛన్లు వస్తేనే వారి అవసరాలు తీరుతాయి. లేని పక్షంలో ఆర్థిక ఇబ్బందులు వృద్ధాప్యంలో ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే ఎంతోమంది వృద్దులు, దివ్యాంగులు, వితంతువులు తదితరులు పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. నాలుగు సంవత్సరాలుగా కొత్తగా పింఛన్లు మంజూరు కాకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు. చేయూత పెన్షన్ల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న వారు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు.

# మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలి

- ఆర్థికంగా వారి సొంతకాళ్లపై వారు నిలబడాలి.
- ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం
- ఆర్అండ్‌బీ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి



2లో

**నల్గొండ ప్రభాతవార్త మార్చి 14 :** మహిళలను పురుషులతో సమానంగా, ఆర్థికంగా ఎదిగేలా చురుకుగా తయారు చేయాల్సిన అవసరం ఉందని ఆర్అండ్‌బీ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని సెట్విన్ సంస్థలో కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ పొందిన 116 మంది మహిళలకు కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. మహిళలు ఎవరు ఖాళీగా ఉండవద్దని, పట్టుదలతో ఏదో ఒక కోర్సులో శిక్షణ పొంది స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెట్విన్ శిక్షణ సంస్థను రాష్ట్రంలోనే నంబర్ వన్ సంస్థగా తీర్చిదిద్దాలన్నారు.

## దేవుడు వరమిచ్చినా..
# కరుణించని పూజారి!

- రెండేళ్లుగా ఖాతాల్లోనే మూలుగుతున్న దళిత బంధు పైసలు.
- ఉన్నతాధికారుల ఆదేశాలు గాలికొదిలిన స్థానిక యంత్రాంగం
- స్వయం ఉపాధి కలలు కరిగిపోతున్న దళిత కుటుంబాలు
- రెండేళ్ల కింద ఎంపికైన లబ్ధిదారులు
- అధికారుల నిర్లక్ష్యానికి బలైన పథకం..?

2లో




**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** దళితుల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం జిల్లాలో అమలులో తీవ్ర జాప్యం బయట పడుతోంది. రెండేళ్ల క్రితమే ఎంపికైన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన కోట్లాది రూపాయలు ఇప్పటికీ వినియోగం కాకుండా నిలిచిపోయినట్లు సమాచారం. ఉన్నతాధికారులు పలు మార్లు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా స్థానిక స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పథకం అమలు ముందుకు కదలడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి స్వయం ఉపాధి కోసం భారీ ఆర్థిక సహాయం అందించినప్పటికీ ఆ నిధులు బ్యాంకు ఖాతాల్లోనే మూలుగుతుండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. పథకం ద్వారా చిన్న వ్యాపారాలు, యంత్రాలు, వాహనాలు కొనుగోలు చేసి కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆశించిన దళిత కుటుంబాల కలలు ఇప్పటికీ నెరవేరలేదు.

## ఎస్సై పోస్టింగుల్లో...
# ప్రతిభను కప్పేస్తున్న పైరవీలు...

- త్వరలో ఎస్ఐల బదిలీలు.....?
- పైరవీలపై మంత్రి ఉత్తమ్ గుస్సా....
- ప్రసన్నం కోసం నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు
- మంచి పోస్టింగ్‌కు..... మంచి బహుమతి
- చేతివాటానికి సిద్ధపడుతున్న కొంతమంది నాయకులు
- చట్టం రాజకీయ చుట్టంగా మారుతున్న వైనం

2లో

**హుజూర్‌నగర్(గరిడేపల్లి), మార్చి 13, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లాలో పోలీస్ శాఖలో ఎస్సై పోస్టింగ్ ల కోసం చేస్తున్న పైరవీలు ప్రతిభను కప్పేస్తున్నాయి... రోజురోజుకు మితిమీరుతున్న రాజకీయ జోక్యం తో చట్టం రాజకీయానికి చుట్టంగా మారుతుందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ప్రతి చిన్న విషయంలో పోలీస్ శాఖలో తమ పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ ను అమలు చేయాలంటే కష్టంగా మారుతున్న పరిస్థితులు ఎస్సైలకు ఎదురవుతున్నాయనే వాదన పోలీస్ వర్గాల్లోనే వినిపిస్తుంది. లా అండ్ ఆర్డర్ అమల్లో రోజు రోజుకి రాజకీయ అడ్డంకులు పెరుగుతున్నాయని అభిప్రాయాలు పోలీస్ వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ జోక్యంతో పైరవీలతో కొంతమంది ప్రతిభావంతులైన అధికారులు వీఆర్ లకు, లూప్ లైన్లకు పరిమితమవుతున్నారనే విషయం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతుంది. పోలీస్ శాఖలో కోరుకున్న పోస్టింగ్ ల కోసం పైరవీలు ఊపందుకుంటున్నాయి.

# ఎన్నాళ్లీ ఎదురుచూపులు

### దరఖాస్తులకే పరిమితమైన పింఛన్ల మంజూరు

### నాలుగేళ్లుగా మంజూరుకు నోచని వైనం

### పింఛన్ల మంజూరుకు దరఖాస్తుదారుల డిమాండ్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) నెలవారీగా ప్రభుత్వం చెల్లించే పింఛన్లపై ఎంతోమంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులు ఆధారపడ్డారు. వృద్ధాప్యంలో ఏ పని చేయలేని వృద్ధులు పింఛన్లపై ఆధారపడ్డారు. కుటుంబాల పరిస్థితుల నేపథ్యంలో పింఛన్లు వస్తేనే వారి అవసరాలు తీరుతాయి. లేని పక్షంలో ఆర్థిక ఇబ్బందులు వృద్ధాప్యంలో ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే ఎంతోమంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితరులు పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. నాలుగు సంవత్సరాలుగా కొత్తగా పింఛన్లు మంజూరు కాకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు. చేయూత పెన్షన్ల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న వారు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. ఫలితం లేకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ఎన్నో పర్యాయాలు ప్రభుత్వానికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయాలని విన్నవించారు. వృద్ధుల తరఫున పలు రాజకీయ పక్షాల నాయకులు ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ మాత్రం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పింఛను కూడా మంజూరు చేయలేదని పలు రాజకీయపక్షాల నాయకులు ఆరోపిస్తున్నారు. 2022 తర్వాత పింఛన్లు కొత్తగా మంజూరు చేయలేదు. గత ప్రభుత్వం 2022 ఆగస్టులో 57 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారికి కొత్తగా ఆసరా పింఛన్లు మంజూరు చేసింది. ఆ తర్వాత నుండి ఒక్క పింఛను కూడా మంజూరు కాలేదు. ఎవరైనా మృతి చెందితే వారి పెన్షన్లు నిలిపివేస్తున్నారు తప్ప కొత్తవి మంజూరు చేయడం లేదు. వివిధ రకాల పింఛన్లకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 20 వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు తెలుస్తుంది. ఎక్కువగా వృద్ధాప్య వితంతు పెన్షన్ల దరఖాస్తులు ఉన్నాయి. జిల్లాలో ప్రస్తుతం ఉన్న వృద్ధాప్య పెన్షన్లు 53,205 ఉన్నాయి. దివ్యాంగ పింఛన్లు 56,277 ఉన్నాయి. వితంతు పింఛన్లు 56,277 మంది పొందుతున్నారు. ఒంటరి మహిళలు 6795 మంది పింఛన్లు తీసుకుంటున్నారు. చేనేత పెన్షన్లు 873 మంది కల్లుగీత కార్మికులు 6,552 మంది, ఎయిడ్స్ బాధితులు 1205, ఫైలేరియా బాధితులు 2,109, డయాలసిస్ పింఛన్లు 258మంది పొందుతున్నారు. ఇంకా ఎంతోమంది పింఛన్ల నిమిత్తం దరఖాస్తులు చేసుకొని కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఇది ఇలా ఉండగా శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా చేయూత పెన్షన్లను పెంచుతామంటూ హామీ ఇచ్చింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వము నేటి వరకు పింఛన్లు పెంచిన దాఖలాలు కనిపించడం లేదు. చేయూత పథకం కింద వృద్ధాప్య వితంతు ఇతర పెన్షన్లు 4వేల రూపాయలకు, దివ్యాంగుల పెన్షన్లు 4 వేల రూపాయల నుంచి 6000 రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని విమర్శిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 73 మండలాలు ఉన్నాయి. 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వ మాత్రం కొత్త పింఛన్లు మంజూరు చేయకపోవడంతో దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ గృహాల నిర్మాణ పథకం, సన్న బియ్యం పంపిణీ, కొత్తగా రేషన్ కార్డులు మంజూరు తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం మాత్రం పింఛన్ల మంజూరుకు సంబంధించి స్పష్టత ఇవ్వకపోవడం అన్యాయం అంటున్నారు. పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీ కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో కొత్త పింఛన్లు మంజూరు చేస్తారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ల మంజూరుకు సంబంధించి చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.

## ఎస్సై పోస్టింగుల్లో...

# ప్రతిభను కప్పేస్తున్న పైరవీలు...

### త్వరలో ఎస్ఐల బదిలీలు.....?

### పైరవీలపై మంత్రి ఉత్తమ్ గుస్సా....

### ప్రసన్నం కోసం నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు

### మంచి పోస్టింగ్‌కు..... మంచి బహుమతి

### చేతివాటానికి సిద్ధపడుతున్న కొంతమంది నాయకులు

### చట్టం రాజకీయ చుట్టంగా మారుతున్న వైనం

**హుజూర్‌నగర్(గరిడేపల్లి), మార్చి 13, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లాలో పోలీస్ శాఖలో ఎస్సై పోస్టింగ్ ల కోసం చేస్తున్న పైరవీలు ప్రతిభను కప్పేస్తున్నాయి... రోజురోజుకు మితిమీరుతున్న రాజకీయ జోక్యం తో చట్టం రాజకీయానికి చుట్టంగా మారుతుందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ప్రతి చిన్న విషయంలో పోలీస్ శాఖలో తమ పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ ను అమలు చేయాలంటే కష్టంగా మారుతున్న పరిస్థితులు ఎస్సైలకు ఎదురవుతున్నాయనే వాదన పోలీస్ వర్గాల్లోనే వినిపిస్తుంది. లా అండ్ ఆర్డర్ అమల్లో రోజు రోజుకి రాజకీయ అడ్డంకులు పెరుగుతున్నాయని అభిప్రాయాలు పోలీస్ వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ జోక్యంతో పైరవీలతో కొంతమంది ప్రతిభావంతులైన అధికారులు వీఆర్ లకు, లూప్ లైన్లకు పరిమితమవుతున్నారనే విషయం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతుంది. పోలీస్ శాఖలో కోరుకున్న పోస్టింగ్ ల కోసం పైరవీలు ఊపందుకుంటున్నాయి. త్వరలో సూర్యాపేట జిల్లాలో ఎస్ఐల బదిలీలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కోరుకున్న పోస్టింగ్ దక్కించుకునేందుకు కొంతమంది ఎస్సైలు పైరవీలు ప్రారంభించారు. అధికార పార్టీ నాయకులతో, ప్రధానంగా మంత్రి తో చనువుగా ఉన్న నాయకులతో పైరవీలు చేయించేందుకు ఆతృత ప్రదర్శిస్తున్నారు. హుజూర్నగర్, కోదాడు నియోజకవర్గం పరిధిలో ఎక్కువమంది ఎస్ఐలు బదిలీ కానున్నారు. దీంతో అధికార పార్టీ నాయకులతో ఉన్న సంబంధాలు, తమ సమీప బంధువుల పలుకుబడులతో కోరుకున్న పోస్టింగ్ దక్కించుకునేందుకు ఎస్సైలు తమదైన శైలిలో దారులు వెతుక్కుంటున్నారు. ఇదే అదునుగా కొంతమంది అధికార పార్టీ నాయకులు చేతివాటం కూడా ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణ వినవస్తున్నాయి. తమకు నచ్చిన పోస్టింగ్ ఇప్పిస్తే పైరవీలు చేసిన నాయకులకు తగిన విధంగా మంచి బహుమతి అందించేందుకు కొంతమంది ఎస్సైలు ఒప్పందం కూడా చేసుకున్నట్లు పోలీసు వర్గాల్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. పోస్టింగ్ ల కోసం కొంతమంది ఎస్సైలు చేస్తున్న పైరవీలపై నిఘా వర్గాలు సమాచారాన్ని సేకరిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొన్ని మండలాలకు చెందిన అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలంగా ఉన్న ఎస్ఐలను తెచ్చుకునేందుకు మంత్రి వద్దకు వెళ్లి ప్రయత్నాలు చేయగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తీవ్రంగా మందలించినట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తలో నియోజకవర్గ పరిధిలోని కొన్ని పోస్టింగులు పైరవీలతోనే రావడం, ఆ మండలంలో పైరవీలతో వచ్చిన అధికారులు తన పోస్టింగ్ కి సహకరించిన నాయకులకు మాత్రమే పనులు చేస్తున్నారని, మిగిలిన అధికార పార్టీ నాయకులను పట్టించుకోకపోవడం లేదనే వాదనలు తెరపైకి వచ్చాయి. అధికార పార్టీకి చెందిన ఒక వర్గం నాయకులు పైరవీలతో వచ్చిన ఎస్ఐలు అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఫిర్యాదులు చేస్తుండడంతో పోలీస్ ఉన్నతాధికారులకు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి తలనొప్పిగా పరిణమించాయని సమాచారం. దీంతో మండలానికి వచ్చిన అధికారితో అధికార పార్టీ నాయకులందరూ కలిసి పని చేయించుకోవాలి తప్ప ఎటువంటి పైరవిలకు తావు లేదంటూ మంత్రి హెచ్చరించినట్లు తెలిసింది. ఇటీవల హుజూర్నగర్ నియోజకవర్గంలోని రెండు మూడు మండలాలకు చెందిన కొంతమంది నాయకులు ఎస్ఐలను మార్చాలని మంత్రి దృష్టికి తీసుకురాగా సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. ప్రస్తుతం కోదాడు నియోజకవర్గంలోని నడిగూడెం, మునగాల, అనంతగిరి, మేళ్లచెరువు, హుజూర్నగర్ నియోజకవర్గం లోని మఠంపల్లి, నేరేడుచర్ల, గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐలు అందరూ సుమారు రెండు సంవత్సరాలు గడుస్తుండడంతో వచ్చే బదిలీల జాబితాలో వీరందరి పేర్లు ఉన్నట్లు సమాచారం. ఇక కోదాడ నియోజకవర్గం లోని మోతే, చింతలపాలెం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐలు వచ్చి ఏడాదిలోపే కావడం, కోదాడ టౌన్, కోదాడ రూరల్, పాలక వీడు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐలు బదిలీపై వచ్చి ఆరునెలలే కావడంతో వీరు బదిలీల జాబితాలో ఉండనట్లు తెలుస్తుంది. వీరితోపాటు కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు, హుజూర్నగర్ పోలీస్ స్టేషన్కు బదిలీపై వచ్చి కొద్ది సమయమే కావడంతో వీరు బదిలీలు కూడా ఉండమని సమాచారం. కోదాడు రూరల్ సీఐ పోస్టు గత నాలుగు నెలలుగా ఖాళీగా ఉంది.

ఈసారి ఇక్కడ సిఐ పోస్టింగ్ నింపే అవకాశం ఉంది. ఇవన్నీ సాధారణంగా బదిలీలు జరిగే సమయంలో తీసుకునే నిర్ణయాలు కాగా నచ్చిన పోస్టింగ్ కోసం పైరవీలు ప్రారంభం కావడంతో బదిలీల జాబితాలో చివరి క్షణంలో ఎవరి స్థానం ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొని ఉంది అన్న ప్రచారం కూడా పోలీసు వర్గాల్లో ఉంది. అంతేకాకుండా హుజూర్నగర్ నియోజకవర్గంలోని ఒక పోలీస్ స్టేషన్ కు మూడు విడతలుగా ఒకే ఎస్సై పోస్టింగ్ పొందడం పట్ల కూడా పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రెండు నియోజకవర్గాల్లో కొన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో పనిచేస్తున్న ఎస్ ఐ ల పై పలు ఆరోపణలు ఉండడం, వివాదాస్పదంగా మారటం కూడా బదిలీల చేసే సమయంలో ఉన్నతాధికారులు పరిగణలోకి తీసుకునే అవకాశం ఉందన్న చర్చ పోలీస్ వర్గాల జరుగుతుంది. ఇదిలా ఉండగా హుజూర్నగర్, కోదాడు నియోజకవర్గం పరిధిలో కొంతమంది ఎస్సైలు ముందు జాగ్రత్తగా తమ పోస్టును కాపాడుకునేందుకు ఇటు పోలీస్ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులతో, అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులతో పైరవీలు ముమ్మరంగా సాగిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే బదిలీల జాబితా సిద్ధమైనట్లు తెలుస్తుంది. హుజూర్నగర్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉండటంతో బదిలీల జాబితా పెండింగ్ లో పడినట్లు సమాచారం. హుజూర్నగర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటన పూర్తయిన అనంతరం ఎస్సైల బదిలీల జాబితా విడుదల కావచ్చు అన్న ప్రచారం జరుగుతుంది. రెండు నియోజకవర్గాల్లో కూడా ఎస్సై పోస్టుల విషయంలో ఎలాంటి పైరవీలకు స్థానం లేదని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా బదిలీలు జరగాలంటు ఉన్నతాధికారులను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించినట్లు సమాచారం. ఎస్ఐల పోస్టింగుల విషయంలో కొంతమంది అధికార పార్టీ నాయకుల వ్యవహార శైలిపై కూడా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

# దేవుడు వరమిచ్చినా.. కరుణించని పూజారి!

మొదటిపేజీ తరువాయి

లబ్ధిదారులు యూనిట్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం అనుమతుల జాప్యం కారణంగా ముందడుగు పడటం లేదని బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వ పథకం ప్రకటించి సంవత్సరాలు గడిచినా నేలమీద అమలు లేకపోవడం వల్ల దళిత కుటుంబాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇక ఉన్నతాధికారులు పలుమార్లు సమీక్షలు నిర్వహించి త్వరగా అమలు చేయాలని సూచించినప్పటికీ స్థానిక యంత్రాంగం స్పందన మాత్రం నత్తనడకన సాగుతోందని తెలుస్తోంది. పర్యవేక్షణ లోపం కారణంగా కోట్లాది రూపాయలు ఖాతాల్లోనే నిలిచిపోవడం పథకం లక్ష్యాన్ని దెబ్బతీస్తోందని సామాజిక వర్గాల నాయకులు ఆరోపిస్తున్నారు. లబ్ధిదారులు తమకు మంజూరైన నిధులను వినియోగించుకునేలా వెంటనే అనుమతులు ఇవ్వాలని, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే దళిత బంధు పథకం కాగితాలకే పరిమితమవుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

### ఆశలు అడియాసలేనా...

దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న బృహత్కర పథకంకు గత ఏడేళ్ల కింద దళిత బంధు పథకానికి పచ్చ జెండా ఊపింది. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరిజిల్లా పరిధిలోని తుర్కపల్లి మండలి మండలం వాసాలమర్రి గ్రామాన్ని నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు దళిత బంధు పథకంకింద 2021, ఆగస్టు 5న 76 కుటుంబాలకు రూ.7.10 కోట్ల నిధులనుమంజూరు చేసింది. ఈ సందర్భంగా కొంత మంది లబ్దిదారులకు పూర్తిస్థాయిలో నిధులు వారి ఖాతాల్లో జమ అయినప్పటికీ మరికొంత మందికి నిధులు అందాల్సి ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోనే మొదటి విడత మోత్కూర్ మండలం, సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలాలను ఎంపిక చేసుకుని లబ్దిదారులను అప్పటి స్థానిక ఎమ్మెల్యేలు గుర్తింపు చేసి సదరు జాబితాను ప్రభుత్వానికి పంపించారు . ఇది ఇలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు కింద 9937 మంది లబ్దిదారులకు కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా నేటికీ మొదటి విడతలోనే గ్రౌండింగ్ అయి లబ్దిదారుల ఖాతాల్లో నిల్వ ఉ న్నరూ.324.75 కోట్ల నిధులను విడుదల చేయాలని జనవరి 28, 2025నరాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రత్యేక ఉత్తర్వులుజారీ చేసింది. రెండో విడత మంజూరు అయిన 471 మంది లబ్దిదారులు ఖాతాల్లో ఉన్న మరో రూ.9.88 కోట్ల నిధులను సైతం దళిత బంధు మార్గదర్శకాలను పాటించి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల కోడ్‌ను నిబంధనల మేరకు నిల్చిపోయిన నిధులను విడుదల చేయాలంటూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ అయి ఏడాది గడిచిపోతున్నా నేటికీ అధికారులు క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వైపు అడుగులు వేయలేక పోతుండటంతో రూ. కోట్ల దళిత బంధు నిధులు లబ్దిదారులఖాతాల్లోనే మూలుగుతున్నాయి. నిధులు జమ అయినా డ్రా చేసుకోలేని దుస్థితిలో దళిత బంధు కింద ఎంపికైన లబ్దిదారులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న వారి గోస పట్ల కనికరం చూపే నాథుడే కరువయ్యారు. కాగాఉండగా యాదాద్రిభువనగిరి జిల్లాలో దళిత బంధు రెండో విడతలో 254 మందికిసంబంధించిన రూ.7.62 కోట్లు, సూర్యాపేట జిల్లాలో 58 మందికిసంబంధించిన రూ.1.16 కోట్ల నిధులు లబ్దిదారుల నిధులు బ్యాంకుల్లోనే గత రెండేళ్లుగా మూలుగుతున్నాయి. ఇదే పరిస్థితి ఇతర జిల్లాల్లో నెలకొన్నట్లు తెలుస్తుంది.

# మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సంస్థ ద్వారా ఇప్పటివరకు 27 కోర్సులలో 1250 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందిన మహిళలు సంఘాలుగా ఏర్పాటయితే వారు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ద్వారా రుణాలు ఇప్పిస్తామని, అలాగే స్కూలు విద్యార్థుల యూనిఫాం కుట్టే పనిని సంఘాలకే అప్పచెబుతామని మంత్రి తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం వద్ద న్యాక్ శిక్షణ సంస్థ ఏర్పాటు చేసి దాని ద్వారా కూడా శిక్షణ ఇస్తున్నామని, . అలాగే కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్లుగా నియమిస్తామని మంత్రి వెల్లడించారు. నల్గొండ సెట్ విన్ ద్వారా ఇంకా మరిన్ని కోర్సులను ఏర్పాటు చేయాలని, అందరికీ పని చూయించాలని, మహిళలు ఎప్పుడు చురుకుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పిల్లల చదువు, అభివృద్ధికి మహిళలు ,పురుషులు కలిసి పని చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఇంట్లో ఖాళీగా ఉండకుండా ఏదో ఒక కోర్సులో శిక్షణ పొందాలని, సెట్విన్ ద్వారా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10 నుండి 15 మంది ముందుకు వస్తే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కింద సహకారం అందిస్తామని, ప్రభుత్వం ద్వారా యూనిఫార్మ్స్ కుట్టించే అవకాశం తో పాటు, ఇతర ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. రాబోయే కాలంలో ఈవి వాహనాలు, ఆటో ట్రాలీలకు మంచి డిమాండ్ ఉందని, ఇలాంటివన్నీ నేర్చుకోవాలని, నేర్చుకున్న శిక్షనను వదిలివేయకుండా ఉద్యోగాలు చూసుకోవాలని తెలిపారు. సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కుట్టుమిషన్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, సెట్విన్ ప్రిన్సిపల్ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# రాబరీ కేసులో 4గురు నిందితుల అరెస్టు

## రూ.13.35 లక్షల విలువైన సొత్తు స్వాధీనం.
## నలుగురు నిందితుల అరెస్ట్.
## నిందితులపై తొమ్మిది కేసులు గుర్తింపు.
## జిల్లా ఎస్పీ కె. నరసింహ.



**సూర్యాపేట, మార్చి 14, ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ నిందితులు కంచుకొమ్ముల సంతోష్, కంచుకొమ్ముల గణేష్, షేక్ నశ్రీన్, కంచుకొమ్ముల సాయికిరణ్ ఒక ముఠాగా ఏర్పడి ఆటోలను దొంగలించి దొంగరించిన ఆటోలో ప్రయాణం చేస్తూ ఒంటరిగా ప్రయాణిస్తున్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని వృద్ధ మహిళ ను బెదిరించి ఆభరణాలు దొంగలించడం, దొంగలించిన ఆటోలోనే తిరుగుతూ రాత్రివేళ తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనం చేయడం వీరి పద్ధతి అని తెలిపారు.సూర్యాపేట కోదాడ ప్రాంతాలకు చెందిన వీరు ముఠాగా ఏర్పడి ఈనెల 6 తేదీన ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని కోటి నాయక్ తండ శివారులో ఒక వృద్ధురాలిని ఆటోలో ఎక్కించుకుని కొంత దూరము తీసుకువెళ్లి వృద్ధురాలని చంపుతామని బెదిరించి ఆమె నోరు మూసి ఆమె మెడలో ఉన్న వెండి గొలుసు దొంగలించుకొని వెళ్ళినారు దీనిపై సంబంధిత వారు 10వ తారీఖున ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా రాబరీ దొంగతనం కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా సిసిఎస్ పోలీసులు ఆత్మకూరు పోలీసులు నేరానికి పాల్పడ్డ వారిని టెక్నాలజీ ద్వారా గుర్తించి కదలికలను గమనిస్తూ ఈరోజు ఉదయం 6 గంటల సమయంలో ఆత్మకూరు మండల పరిధిలోని ఎనుబాముల గ్రామ స్టేజీ వద్ద సిసిఎస్ ఇన్స్పెక్టర్, ఆత్మకూరు ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా నలుగురు అనుమానిత వ్యక్తులు ఒక టీఎస్ 29 టీ 1190 ఆటోలో నిమ్మికల్ వైపు వెళుతున్నారు. వీరిని ఆపి తనిఖీ చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. కోదాడ రాజీవ్ నగర్ కు చెందిన కంచుకొమ్ముల సంతోష్ ఏ1, కంచుకొమ్ముల గణేష్ ఏ2, కంచుకొమ్ముల సాయికిరణ్ ఏ4, సూర్యాపేటకు చెందిన షేక్ నశ్రీన్ ఏ3 ఉగా గుర్తించడం జరిగింది. వీరిని విచారించగా గతములో మునగాల, సూర్యాపేట టౌన్, కోదాడ టౌన్, తిప్పర్తి, పిడుగురాళ్ల, మేళ్లచెరువు, ఫిల్మ్ నగర్, పంజాగుట్ట పోలీస్ స్టేషన్ ల పరిధిలో బంగారము ఆభరణములు, వెండి అభరణములు, వెండి వస్తువులు, ఆటోలు, మోటార్ సైకిల్, సెల్ ఫోన్ దొంగతనము చేసినాము అని అంగీకరించగా వారిని అదుపులోకి తీసుకొని వారి నుండి 3 లక్షల విలువైన 18 గ్రాముల బంగారం, 5 లక్షల విలువైన 1.5 కేజీల వెండి మరియు 4 లక్షల విలువైన 3 ఆటోలు, 50 విలువైన ట్యాబ్, ల్యాప్ టాప్, 1 బైకు, 1 టీవీ, 2 సెల్ ఫోన్లు సీజ్ చేయడము జరిగినది అని తెలిపారు.

## గుత్తా లక్ష్మీనర్సింహా రెడ్డి మృతదేహానికి సీపీఎం నాయకుల నివాళి

**చిట్యాల రూరల్, మార్చి 14, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, ప్రజా నాట్య మండలి కళాకారుడు కా. గుత్తా లక్ష్మినర్సింహా రెడ్డి (90) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అవరోధాలు ఎదురైనా చివరి వరకు ఎర్రజెండాను వదలని నిజమైన కమ్యూనిస్టుగా లక్ష్మి నర్సింహా రెడ్డి నిలిచారని కొనియాడారు. ప్రజల సమస్యలపై పోరాట పంథాను ఎంచుకుని జీవితాంతం కమ్యూనిస్టు భావజాలానికి కట్టుబడి పనిచేసిన నిబద్ధత గల నాయకుడని పేర్కొన్నారు. అమరజీవి కా. నర్రా రాఘవరెడ్డి పల్లెసుద్దులు చెప్పే కళాకారుల బృందం తర్వాత మరో కళాకారుల బృందానికి నాయకత్వం వహిస్తూ ప్రజా నాట్య మండలి తరఫున అనేక గ్రామాలలో కళా ప్రదర్శనలు ఇచ్చిన ప్రజా కళాకారుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.



కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. లక్ష్మి నర్సింహా రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రాచకొండ శ్యాంసుందర్, శీలా రాజయ్య, చింతపల్లి కృష్ణయ్య, బూరుగు విజయ్ కుమార్, కొంపెల్లి రమేష్, నర్రా భిక్షం రెడ్డి, శ్రీను, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పదవ తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలు ..

### పరీక్షకు వెళుతుండగా ప్రమాదం.



**వలిగొండ మార్చి 14 ప్రభాతవార్త :** పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయడానికి వస్తున్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై పరీక్షలు కోల్పోయాడు. మండలంలోని రెళ్ళరేపాక గ్రామానికి చెందిన వనగంటి శివరాం మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి స్కూటీపై వస్తుండగా దాసిరెడ్డిగూడెం వలిగొండ గ్రామాల మధ్య రైస్ మిల్ సమీపంలోని మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన నవీన్ ను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఎయిమ్స్ కు పంపించడం జరిగింది. పది సంవత్సరాలు కష్టపడి చదివి పరీక్ష రాయడానికి నోచుకోకుండా ప్రమాదానికి గురి కావడంతో అతని కష్టమంతా వృధా అయిందని తల్లిదండ్రులు తోటి విద్యార్థులు ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ఎస్ఐ యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని వారిని పరీక్ష కేంద్రానికి తరలించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని, పిల్లల ప్రమాదానికి తల్లిదండ్రులు బాధ్యత వహించవలసి వస్తుందని ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.

## ఎమ్మెల్యే సహకారంతో అంబటివాగు అభివృద్ధికి కృషి

**కట్టంగూర్, మార్చి 14, ప్రభాతవార్త,**

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహ కారంతో కట్టంగూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబటి వాగు అభివృద్ధికి కృషి చేయనున్నట్లు మండల యువజన కాంగ్రెస్ నాయకులు కోలా భోలేషావలీ బాబా తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మండల కేంద్రంలో విలే కరులతో మాట్లాడుతూ తాను ఇటీవల అంబటి వాగు వార్డు సభ్యునిగా పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి సహ కారంతో అంబటి వాగు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి, ప్రజా సమస్యల పరిష్కా రానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



## మిర్యాల రాములు మృతదేహానికి నివాళులు

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 14** ఇటీవల మృతిచెందిన మిర్యాల రాములు మృతదేహాన్ని సందర్శించి మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుగుడు నగేష్ యాదవ , మేక రమేష్ రెడ్డి , కొప్పుల శంకర్ రెడ్డి , కొమ్మానబోయిన సతీష్ యాదవ , వెంకన్న పాల్గొని మిర్యాల రాములు మృత దేహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ సానుభూతిని తెలియజేశారు.

# నేరాలు-దారుణాలు

## భర్త అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య

**చిట్యాల రూరల్ మార్చి 14, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఒ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శిరస్సు కల్పన (33), భర్త ప్రభాకర్. భర్త చేసిన అప్పుల విషయంలో భార్యాభర్తల మధ్య ఇటీవల తరచూ వివాదాలు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో కల్పన ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి 12 సంవత్సరాల వయస్సు గల కుమారుడు యశ్వంత్ కుమార్ ఉన్నాడు. ఈ ఘటనపై మృతురాలి తల్లి ఓర్సు ఎల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ ఏం రవి కుమార్ తెలిపారు.

## అవెలిశాలలో ఘోర రోడ్డు ప్రమాదం ఆర్టీసీ బస్సు లారీ ఢీ

**తిరుమలగిరి మార్చి 14 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళితే తొర్రూర్ నుండి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు, తిరుమలగిరి నుండి తొర్రూర్ వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి ఎదురుదురుగా ఢీ కొనడంతో రెండు వాహనాలు డ్రైవర్ వైపు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. హుటాహుటిన స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయల పాలైన బాధితులను 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రి కి తరలించమని , కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొంతమంది గాయాలు కావడంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు మరి కొంత మందిని జనగామ జిల్లా ఏది ఆసుపత్రికి తరలించాలని మరికొంతమందిని తిరుమలగిరిలోని పిహెచ్సిలో వైద్యం చేయించామని తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## డిండిలో ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

**డిండి, మార్చి 14, ప్రభాతవార్త,**

మండల వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి. శనివారం తొలి రోజున తెలుగు పరీక్షకు మండల వ్యాప్తంగా 376 మందికి గాను 375 మంది హాజరైనట్లు మండల విద్యాధికారి ప్రకటనలను తెలిపారు. ఈమేరకు ఆయన వెల్లడించిన వివరాలు ప్రకారం డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 176 మంది విద్యార్థులకు గాను 175 మంది విద్యార్థులు హాజరైనారని, తెలంగాణ గ్రామీణ మోడల్ స్కూల్ నందు 200 మందికి 200 మంది హాజరైనట్లు మొత్తం 376 మందికి 375 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పట్టణంలో కల్తీ నూనె కలకలం

**కోదాడటౌన్ మార్చి 14 ప్రభాతవార్త**

కోదాడ పట్టణంలో కల్తీ వంట నూనె విక్రయలు జరుగుతున్నట్లు ప్రచారం జరగడంతో పలువురు ఆందోళన పడుతున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ట్యాంకర్ల ద్వారా ఈ కల్తీ నూనె శివారు ప్రాంతాలలో రహస్య ప్రదేశాలలో1820లీటర్ల క్యాన్ లలో నింపి పట్టణంలోని పలు భోజనశాలలు, చిరు వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల ఆంధ్ర ప్రాంతం నుండి ట్యాంకర్లలో ఆయిల్ తీసుకుని వచ్చి డ్రమ్ములో నిప్పుతుండగా స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెల్లడైంది. దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు అప్రమత్తమై పట్టణంలోని నూనె విక్రయ దుకాణాలను తనిఖీలు నిర్వహించి శాంపిలను సేకరించి పరీక్షలకు పంపించారు. ల్యాబ్ నివేదిక అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు దీర్ఘకాలికంగా నిబంధనలకు విరుద్ధంగా పట్టణ ప్రధాన రహదారి వెంట నూనె విక్రయ కేంద్రాలు నిబంధనకు విరుద్ధంగా దుకాణాల్లో ట్యాంకర్ ను ఏర్పాటు చేసి అమ్మకాలు నిర్వహిస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు . దీనికి తోడు సదరు దుకాణాలకు నూనె అందించే ట్యాంకర్లు రహదారిపైనే నిలివేస్తూ ప్రజలకు అసౌకర్యం కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు, పట్టణ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదన్న విమర్శలు చోటుచేసుకున్నాయి. అధికారులు తనిఖీ చేయడంతో పట్టణంలోని పలువురు వినియోగదారులు వంట నూనె నాణ్యత పై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

## తొలి రోజు పది పరీ క్ష ప్రశాంతం

**మునగాల, మార్చి 14, ప్రభాతవార్త :**

తొలి రోజు పది పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండల కేంద్రంలో రెండు సెంటర్లలో 349 మంది విద్యార్థులు హాజరుకానుండగా 347 మంది విద్యార్థులు పరీక్షలు హాజరైనట్లు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. రెండు సెంటర్ల వద్ద ప్రశాంత వాతావరణంలో పోలీస్ బందోబస్తు చేపట్టినట్టు తెలిపారు.

## ప్రముఖ సంస్థలతో కిడ్స్ కళాశాల ఒప్పందం.



**కోదాడ, మార్చి 14, ప్రభాతవార్త :**

ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ సంస్థ ఐబీఎం స్కిల్స్ బిల్డ్.. సి ఎస్ ఆర్ బి ఓ ఎక్స్ తో కలిసి విద్యార్థినుల ఉన్నతి కోసం కొత్త అవకాశాలకు, స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల శ్రీకారం చుట్టింది. తమ కళాశాల విద్యార్థినులకు నూతన సాంకేతిక కోర్సులను అందించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ శనివారం తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా టెక్నాలజీ రంగంలో ఆధునిక కోర్సులను నేర్చుకునే అవకాశం విద్యార్థినులకు లభిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో కలిసి పని చేసే అవకాశం రావడం తమ కళాశాలకు గర్వకారణమని, అలాగే ఈ ఒప్పందం ద్వారా ప్రాంతీయ యువతికి కొత్త అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐబీఎం సంస్థ ప్రతినిధి సాయి ప్రసాద్, మరియు కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, కళాశాల ట్రైనింగ్, ప్లేసెమెంట్ అధికారిణి పుష్పలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైన్ షాపుల వద్ద మైనర్లకు మద్యం విక్రయాలు..

**...!! మర్రిగూడ మార్చి 14 ప్రభాతవార్త**




మండల కేంద్రంలోని వైన్ షాపుల నుండి మైనర్లకుమద్యం విక్రయిస్తున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని ఓ మద్యం షాపు వద్ద మైనర్ బాలుడు మద్యం విక్రయ కోసం షాపు ముందు నిలబడగా కొంతమంది మందుబాబులు వైన్ షాపుల నిర్వాహకుల చోద్యం చూస్తూ ముక్కున వేలేసుకున్నారు ఎక్సైజ్ నియమ నిబంధనల సూచికల పేరుతో బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు ఈ విషయంపై అధికారులను వివరణ కోరగా నిర్లక్ష్య సమాధానమిస్తూ మాకు ఫోటోలు వీడియోలు పంపించండి చర్య తీసుకుంటామనడం ఆబ్కారి అధికారుల నిర్లక్ష్య ధోరణికి కోసమెరుపు

## పది పరీక్ష తొలిరోజు ప్రశాంతం

**అనంతగిరి మార్చి 14 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.మొత్తం 79 మంది విద్యార్థులకు గాను 79 మంది విద్యార్థులు హాజరైనట్టు మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు తెలిపారు.విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాస్తున్నారని,పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు, పోలీసులు పర్యవేక్షణ కొనసాగుతోందనిపేర్కొన్నారు.మొదటి తెలుగు పరీక్ష ఎటువంటి ఆటంకం లేకుండా,విద్యార్థులు ఆందోళన చెందకుండా పూర్తయిందని ఆయన అన్నారు.సెల్‌ఫోన్స్లు,ఇతర ఎలక్ట్రనిక్ పరికరాలను ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతించకుండా పరీక్షలు ప్రశాంతంగా,సజావుగా జరిగేలా ఎగ్జామినర్లు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు.పక్క వారితో మాట్లాడకుండా విద్యార్థులు ఎవరంతలో వారు పరీక్ష రాసేలా చూడాలని, కాపీయింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.పరీక్ష కేంద్రంలో తాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని,ఇతర సదుపాయాలన్నీ కల్పించాలని స్థానిక అధికారులకు ఆదేశించారు.

## బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**నడిగూడెం, మార్చి 14, ప్రభాతవార్త**

:ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 9,000 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉండడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ బి సి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గతంలో పలుసార్లు ఆందోళనలు చేపట్టగా కొంత మొత్తంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి ప్రభుత్వము చేతులు దులుపుకుందన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువు పూర్తిచేసిన విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు పేర్కొనడంతో విద్యార్థులకు పాలు పోను పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## 17న స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు

**కోదాడ టౌన్ మార్చి 14 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలకు మండల స్థాయిలో ఈనెల 17న స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు రాష్ట్రంలోని హాకీంపేట, ఆదిలాబాద్క,క రీంనగర్, హన్మకొండలలో నిర్వహించబడుతున్న స్పోర్ట్స్ పాఠశాలలో 4వ తరగతి విద్యార్థులకు ప్రవేశాల కొరకు తొమ్మిది విభాగాలలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 2017 ఆగస్టు 2018 మధ్య జన్మించిన ఆసక్తి కలిగిన బాల బాలికలు ఆన్లైన్ నందు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు మరింత సమాచారం కొరకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సునీల్ కుమార్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

**కోదాడ టౌన్ మార్చి 14 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 10వ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా కోదాడ పట్టణంలో 11 కేంద్రాలలో శనివారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ సలీం తెలిపారు పట్టణంలోని 11 పరీక్షా కేంద్రాలలో 2,441 మంది విద్యార్థులకు గా ను మొదటి రోజు 2440 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 229, బాలికల పాఠశాలలో 230 మంది, తేజ టాలెంట్ స్కూల్ నందు 174,ఎస్ ఆర్ ఎ స్కూల్నందు 192, సీసీ రెడ్డి విద్యాలయం నందు 230, ఎస్ వి పాఠశాల నందు 195 మంది, శ్రీ వైష్ణవి పాఠశాల 230 మంది, ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు240 మంది,సిటీ సెంట్రల్ స్కూల్ నందు 240, కేటీఎస్ నందు239 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. శ్రీ చైతన్య శ్రీనగర్ కాలనీలో 239 మంది విద్యార్థులకు గాను 238 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు పరీక్ష సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

**కోదాడ టౌన్ మార్చి 14 ప్రభాతవార్త**

నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాల గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిర్వహింస్తున్న వారి నుండి సివిల్ సప్లై అధికారులు శనివారం దాడులు నిర్వహించి స్వాధీన పరుచుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్లోని ఒక ఇంటిలో అనధికారికంగా గృహ అవసరాల గ్యాస్ సిలిండర్లను నిలవచేసి వాటిని నిబంధనకు విరుద్ధంగా చిన్న సిలిండర్లలో నింపుతున్నట్లు అధికారులు గుర్తించి 42 సిలిండర్లను ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.




## పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

**నడిగూడెం, మార్చి 14, ప్రభాతవార్త**

:మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో, బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాల్లో తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. బాలుర ఉన్నత పాఠశాలలో 119 మంది విద్యార్థులు బాలికల ఉన్నత పాఠశాలలో 140 మంది విద్యార్థులు హాజరయ్యారు. 100 విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు సిఎస్ లు తెలిపారు. 9:35 నిమిషాల వరకు పరీక్షకు వచ్చిన విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలు చేశారు. ఎస్సై అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద ఆంక్షలు విధించారు. సిఎస్ లు శ్రీనివాస్, కరుణ, డిపార్ట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు. ల

## రోగ నిరోధక టీకాలు



**నడిగూడెం, మార్చి 14, ప్రభాతవార్త :**

మండలంలోని చెన్నకేశవపురం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో శనివారము రోహనిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని సర్పంచ్ గోసుల రాజేష్ ప్రారంభించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని ప్రజలంతా ఉపయోగించుకోవాలన్నారు. రోగ నిరోధక టీకాలు వేసుకుంటే కలిగే ప్రయోజనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల పుల్లయ్య, వార్డు సభ్యులు పప్పుల ఉపేందర్, వైద్య సిబ్బంది గీత, ఉపేందర్, ఆశా వర్కర్ శుక్లావతి, అంగన్వాడి టీచర్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మండల వాసికి ఉస్మానియా డాక్టరేట్....



**... కోదాడ, మార్చి 14, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన కాలతిరిపి శివ కళ్యాణి కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగం లోని ప్రొఫెసర్ నాయుడు అశోక్ పర్యవేక్షణలో " హోంలెస ఇన్ హోమ్ ల్యాండ్: మాపింగ్ అండ్ సిటిజన్ షిప్ రైట్స్ ఏ కంప్రెహేన్సివ్ స్టడీ ఆన్ ఆదివాసీ ఇంటర్నల్లి డిస్ప్లేసుడ్ పీపుల్ ఇన్ తెలంగాణ" అనే అంశం పై శివ కల్యాణి చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా శివ కళ్యాణి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు కాలతిరిపి పాపయ్య, అంజమ్మ, అన్నయ్యలు రాజశేఖర్, నాగమల్లేష్ తనను ప్రోత్సహించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించి సమాజానికి సేవ చేస్తానన్నారు.

## ఎలక్షన్ డ్యూటీ రెమ్యూనరేషన్ పంపిణీ

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 14:**



హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఎలక్షన్ డ్యూటీ నిర్వహించిన పారామెడికల్ ఉద్యోగులకు శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి రెమ్యూనరేషన్ అందజేశారు ఈ అమోంట్ ఇవ్వకుండా పక్కన పెట్టడం తో నల్లగొండ జిల్లా ఐ ఎన్ టి యు సి 3194 యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి పారామెడికల్ ఉద్యోగులకు రెమ్యూనరేషన్ ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు వెంటనే స్పందించిన కలెక్టర్ అన్ని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇవ్వడం తో స్పందించిన హాలియా కమిషనర్ హాలియా మున్సిపాలిటీ పరిధిలోని వైద్య సిబ్బంది కీ రెమ్యూనరేషన్ అందజేశారు. యూనియన్ కృషికి ధన్యవాదములు తెలియజేస్తూ వైద్య సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. సంతోషం వ్యక్తం చేసిన వారిలో సైదులు జాహద్ ఉన్నారు

## శివాజీ నాయక్ చిత్రపటానికి నివాళులర్పించిన పలువురు టిఆర్ఎస్ నాయకులు

పెద్దవూర మార్చి 14 ప్రభాతవార్త



పెద్దవూర మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివాజీ నాయక్ రెండో వర్ధంతి సందర్భంగా సాగర్ లోని ఆయన నివాసంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చింతపల్లి సర్పంచ్ జటావత్ రవి నాయక్, , రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానంద రెడ్డి, కర్ణ శరత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు రమావత్ శ్రీకర్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్ ,లక్ష్మణ్ నాయక్, జటావత్ జవహర్లాల్ నాయక్ ,యువ నాయకులు రమావత్ వినోద్ నాయక్ ,రమావత్ రమేష్ నాయక్, రాజు నాయక్, మాజీ ఉప సర్పంచ్ దసరా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్,కార్పోరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**భువనగిరి రూరల్ మార్చ్ 14 ప్రభాతవార్త**

ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా జిల్లా పరిధిలోని ప్రైవేట్ ,కార్పోరేట్ కళాశాలలు ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారని అలాంటి విద్యా సంస్థలపై చట్టపరమైన చర్యల తీసుకోవాలని జిల్లా బిఆర్ఎస్ వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ కోరారు.పదవ తరగతి పరీక్షలు పూర్తి కాకముందే విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి కళాశాలలో చేరాలని మభ్య పెట్టడం బోర్డుకు వ్యతిరేకమని అన్నారు. ఇంటర్ బోర్డు నోటిఫికేషన్ విడుదలకు ముందె ఫీజు రాయితీలు,ఆకర్షణీయమైన ప్రకటనలు చేస్తూ ఏజెంట్లను, వీఆర్వోలను పంపిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు ఇంటర్ బోర్డు నియవ ంనిబంధనలకు తూట్లు పోడుస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతర్ చేస్తున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు విద్యా దోపిడి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇంటర్ విద్యాశాఖ అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 14:**

అనుముల మండల కేంద్రం హాలియాలో పదో తరగతి తెలుగు పరీక్ష శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు మండల విద్యాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ తెలిపారు. హాలియాలో నాలుగు పరీక్ష కేంద్రాలలో 808 మంది విద్యార్థులకు గాను ఒక్క విద్యార్థి మాత్రమే పరీక్షకు గైర్ వాజరు అయినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులకు 220 మంది హాజరైనట్లు నిర్మల స్కూల్లో 178 మంది విద్యార్థులకు 178 మంది హాజరైనట్లు కృష్ణవేణి స్కూల్లో 200 మంది విద్యార్థులకు199 మంది హాజరైనట్టు సెంట్ జాన్స్ కేరళ మోడల్స్ స్కూల్లో 210 మంది విద్యార్థులకు రెండు వందల పదిమంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో మోలిక వసతులను కల్పించినట్లు తెలిపారు. ఈనెల 18వ తేదీన హిందీ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి పరీక్షకు మధ్యన సెలవులు ఉండటంతో విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించు కోవాలని అన్నారు

## సాగు త్రాగు నీటిని పొదుపుగా వాడుకోవాలి

రామన్నపేట, మార్చి 14 ప్రభాతవార్త



వేసవికాలం దృష్ట్యా మంచినీటిని వృధా చేయకుండా ఆనీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలని నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఈ .ఈ బొడ్డు సురేందర్రావు సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వానాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడం మూలంగా భూగర్భ జలాలు అమాంతం పెరిగిపోయాయని, ఆ నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రైతులు అదే పనిగా మోటర్ ఆన్ చేసి నీటిని వృధా చేయరని పంటలకు సరిపడా మీరు అందిన తర్వాత విధిగా మోటార్లను బందు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. మంచినీరు కలుషితమైతే ఆరోగ్యం దెబ్బతింటుందని నీటిని సురక్షి తంగా ఉంచాలని సురక్షి త నీటిని సేవించాలని ఆయన ప్రజలకు సూచించారు ఈ వేసవికాలంలో ఎండల తీవ్రత కూడా అధికంగా ఉంటుందని, వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించినందున తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

నిడమనూరు ప్రభాతవార్త మార్చి14

మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా ముగిశాయి. పదవ తరగతి పరీక్షలకు గాను మండల కేంద్రంలో రెండు సెంటర్లు ఏర్పాటు చేయగా ముకుందాపురంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఒక సెంటర్ ఏర్పాటు చేశారు. నిడమనూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో 160 మంది విద్యార్థులకు గాను 160 మంది విద్యార్థులు హాజరయ్యారు, మోడల్ స్కూల్లో 194 విద్యార్థులకు గాను 193 మంది విద్యార్థులు హాజరయ్యారు. ముకుందాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 72 మంది విద్యార్థులకు 72 మంది హాజరయ్యారు. ఒక్కరు మాత్రమే గైర్హాజరు అయ్యారు. నిడమనూరు మండలంమూడు సెంటర్లలో సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి పర్యవేక్షణలో మండల విద్యాధికారి లావూరి వెంకన్న నాయక్, హెచ్ఎం గౌతమ్, ప్రకాష్, ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంతింటి కల సాధ్యం

నిడమనూరు ప్రభాతవార్త మార్చి14

మండలంలోని ముప్పారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా లబ్ధిదారుడు అల్లం శోభ వెంకటేశ్వర్లు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని శనివారం కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు నూతన గృహ ప్రారంభోత్సవము చేశారు ఈ సందర్భంగా ఎడవల్లి వల్లబ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ పక్క ఇల్లు ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ ప్రభుత్వము మాటల ప్రభుత్వం కాకుండా చేతుల ద్వారానే నిరూపించిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, గ్రామ సర్పంచ్ అల్లంపల్లి రోజా కృష్ణ, మాజీ సర్పంచ్ అల్లంపల్లి మైసయ్య నిడమనూరు చెరువు చైర్మన్ కోట్ల సైదయ్య, మాజీ సర్పంచ్ చిలుకల గంగాధర్, రవి, వీరేశం, గొంగటి శ్రీను, వార్డు సభ్యులు, నరసయ్య, అశోక్, అల్లం పల్లి ప్రసాదు పాల్గొన్నారు






## పది" వార్షికపరీక్షలు ప్రారంభం

త్రిపురారం,మార్చి 14. ప్రభాతవార్త:.

పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం మండలంలోని రెండు పరీక్షా కేంద్రాలలో మొదటి పేపర్ తెలుగుతో ప్రారంభమయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంప సాగర్ ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రాలలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైన పరీక్షలకు 349 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ తెలిపారు. ప్రారంభ పరీక్ష అయినందున తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు నిర్ణిత సమయంలో చేరుకున్న విద్యార్థులు తమ హాల్ టికెట్ల ఆధారంగా తమకు కేటాయించిన గదులకు వెళ్లి పరీక్షలు రాశారన్నారు.ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారు మానసిక ప్రశాంతతతో పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు సెల్ ఫో న్ అనుమతించ లేదు. చీఫ్ సూపర్డెంట్స్, డిపార్టుమెంటల్ అధికారులతోపాటు 18 మంది ఇన్విజిలేటర్లు పరీక్షా విధుల్లో పాల్గొన్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ గాజుల ప్రమీల సందర్శించి పరీక్షల నిర్వాహనకు చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపం లోని 500 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసి నట్లు తెలిపారు.

## తానేదార్ పల్లి వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు సర్పంచుల హర్షం



గుర్రంపోడు,మార్చి 14, ప్రభాతవార్త

:గుర్రంపోడు మండలంలోని తానేదార్ పల్లి వద్ద సర్పంచుల విజ్ఞప్తి మేరకు నల్లగొండ డిపో మేనేజర్ స్పందించి ఎలక్ట్రిక్ ఎక్స్ప్రెస్ బస్సుల రిక్వెస్ట్ స్టాప్ ను ఏర్పాటు చేశారు. ప్రజల సౌకర్యార్థం బస్ స్టాప్ ఏర్పాటు చేసినందుకు సర్పంచులు మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వడిత్య రజిత జవహర్ లాల్ , వడ్లమాల పుష్పలత యాదయ్య, కంచర్ల యాదమ్మ, వాడపల్లి వెంకన్న, మెగావత్ మోహన్ హర్షం వ్యక్తం చేశారు.

## 15 రోజులకు ఒకసారి మంచి నీటి ట్యాంకులను శుభ్రపరచాలి

హాలియా, ప్రభాతవార్త, మార్చి



14: ప్రతి 15 రోజులకు ఒకసారి మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాలని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ఉన్న మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ట్యాంక్ లోపల పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి మంచినీటి సదుపాయం మెరుగుపరిచారు. అదేవిధంగా ట్యాంకుల పరిసరాలలో ఉన్న పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ సప్లై,టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి ... 12 అక్రమ సిలిండర్లు పట్టివేత

చండూరు.మార్చి14,ప్రభాతవార్త:



సివిల్ సప్లై,టాస్క్ ఫోర్స్ అధికారులు చండూరు పట్టణంలో గల హోటల్స్ లో శనివారం దాడిలు నిర్వహించారు.ఈ సందర్భంగా అక్రమంగా నిల్వచేసిన రూ.26,400 విలువ గలిగిన 12 గ్యాస్ సిలిండర్లను పట్టివేసినట్లు అధికారులు వెల్లడించారు.సిలిండర్లను అక్రమంగా నిలువ ఉంచిన వారిపై కేసులు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై,టాస్క్ఫోర్స్ అధికారులు దీపక్,ఆర్ సైదులు,డిటిసిఎస్ ఏ.సైదులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితులతో సన్మానం



చండూరు.మార్చి14,ప్రభాతవార్త:

1992-93 పదవ తరగతి బ్యాచ్,నాటి స్నేహితులు నేడు మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైన డాక్టర్ కోడి శ్రీనివాసులును శనివారం ఘనంగా సన్మానించారు.అదేవిధంగా మున్సిపల్ కౌన్సిలర్గా ఎన్నికైన కోడి సుష్మ వెంకన్నను స్నేహితులు సన్మానించారు.8వ వార్డు కౌన్సిలర్గా,వైస్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన భూతరాజు దశరథను సన్మానించారు.ఈ సందర్భంగా కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలనీ తన స్నేహితులతో కలిసి పంచుకున్నారు.అదేవిధంగా మున్సిపల్ అభివృద్ధికోసం కృషి చేస్తానని తెలియచేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బొమ్మరబోయిన వెంకన్న,వర్కాల.కృష్ణ,మొండికత్తి నర్సింహా,మెండు శ్రీనివాస్ రెడ్డి,పోలేని నర్సింహా,పిన్నపురెడ్డి ఉపేందర్రెడ్డి,భూతరాజు ఆంజనేయులు,కారింగు బిక్షం,చంద్రశేఖర్,నాగిళ్ల శంకర్,లింగస్వామి,తడకమల్ల శ్రీధర్,కటకం శ్రీనివాస్రెడ్డి,కారింగు రాజు,శ్రీను,వెంకన్న,జితేందర్రెడ్డి, పాల్గొన్నారు.

## శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలి

చింతపల్లి,మార్చి14,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు శ్రీ గట్టు లక్ష్మి ౹ మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలో శ్రీ గట్టు లక్ష్మి ౹ మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ఆయనను ఆలయ నిర్వహాకులు శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు.వారి వెంట దేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,రమావత్ మాంత్య నాయక్, మాదగోని కృష్ణగౌడ్,రమావత్ శ్రీనునాయక్, ఉడుత శంకరయ్య,మెరిక సత్తి,కలగోని రజిని కాంత్,ఆలయ పూజారి గండికోట చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను

తుర్కపల్లి మార్చి 14 ప్రభాతవార్త



గ్రామాన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ బొత్త రాములు అన్నారు శనివారం 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా నర్సరీలో గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## కృంగిపోయిన వంతెన పట్టించుకోని ఏఈ

తుర్కపల్లి మార్చి 14 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో ఇటీవల వాగుపై నిర్మించిన వంతెన కృంగిపోయిందని గ్రామస్తులు అన్నారు శనివారం వారు మాట్లాడుతూ వేల్పుపల్లి గ్రామ పరిధిలోని వాగును ఇటీవల రిపేరు నిమిత్తం వంతెనను తీసి అందులో ఉన్న పాత పైపులనే మళ్లీ వేసి రిపేరు చేశారని అట్టి వంతెనపై రోడ్డు వెయ్యడంతో పొంగిపోయిందని ఏఈ నిర్లక్ష్యంతో ఈ సంఘటన జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. నిర్లక్ష్యంగా పనులు చేసిన కాంట్రాక్టర్, పంచాయతీ రాజ్ ఏఈ చక్రధర్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు ఏ ఈ వివరణ............. తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో ఇటీవల వాగుపై నిర్మించిన వంతెన లారీల రాకపోకలతో పొంగిపోయిందని అందుకు కాంట్రాక్టర్ నరేందర్ నిర్లక్ష్యంతో జరిగిందని అట్టి కాంట్రాక్టర్కు నిధులను నిలిపివేస్తామని పంచాయతీరాజ్ ఏఈ చక్రధర్ తెలిపారు

## సుమేర్ మృతి బాధాకరం....

చింతపల్లి,మార్చి14,ప్రభాతవార్త:



సుమేర్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం చింతపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంజాన్ కుమారుడు సుమేర్ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్రెడ్డి,ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు ఎండి. ఖలేదు,ఎల్లంకి అశోక్,ఉప్పల యాదయ్య,సలీం,అంజిబాబు, భాస్కర్ శర్మ, ఎల్లంకి చంద్ర శేఖర్,కడ్తాలా వెంకటయ్య,ఆకుల వెంకటయ్య, వున్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్ దావత్ఏఇఫ్తార్ విందు



చింతపల్లి,మార్చి14,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మదరసా మదీనా తుల్ ఉలూమ్లో శనివారం ఘనంగా నిర్వహించిన దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమంలో శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ ప్రార్థనల్లో పాల్గొని,రాష్ట్ర ప్రజలు శాంతిసమృద్ధులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని,మత సామరస్యానికి ప్రతీకగా నిలిచేదన్నారు.రంజాన్ మాసం త్యాగం,సహనం,దాతృత్వం,సోదరభావాన్ని పెంపొందించే అత్యంత పవిత్రమైన మాసమని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక పీఠ వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి,ఎరుకల వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్,స్థానిక మాజీ సర్పంచ్,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,కాసారపు శ్రీనివాస్,ఎండి సిద్ధిక్ బాబా,మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్,రియాజ్ పాషా,మాజీ ఉపసర్పంచ్ సలీం పాషా,మదరసా పెద్దలు మహమ్మద్ గౌస్ మొయిద్దీన్,నజీర్ ఖాసీం,ఇబ్రహీం,నాయకులు నల్లవెల్లి సదానందం,ఎల్లంకి రాధా కిషన్,ఎలిమినేటి నరసింహా,గోవింద్ రవి,గోవిందు యాదగిరి,ఎర్ర జగన్,కొప్పుల శ్రీనివాస్ గౌడ్,ముస్లిం మత పెద్దలు,మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి ..పదో తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్



మునుగోడు మార్చి 14 ప్రభాత వార్త

పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో కలెక్టర్ మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు ఇన్విజిలేటర్లు, ఇతర ఎవరూ కూడా పరీక్షా కేంద్రంలోకి సెల్ఫోన్స్ తీసుకురాకుండా కట్టుదిట్టంగా తనిఖీలు చేయాలన్నారు.వేసవి కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు ఉండేలా చూడాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆయన వెంట మండల తహశీల్దార్ నేలపట్ల నరేష్, మండల విద్యాశాఖ అధికారి టి.మల్లేశం, ఉపాధ్యాయులు బాల ప్రసాద్, సత్తిరెడ్డి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

మర్రిగూడ, మార్చి 14, ప్రభాతవార్త :



మర్రిగూడ లో గ్రామ నర్సరీని ఎంపీడీవో జి సి మునయ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల నిర్వహణలో అశ్రద్ధ వహించ రాదని ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మొక్కలకు ప్రతిరోజు నీటి సరఫరా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వేసవి కాలం కావడంతో మొక్కల పెంపకం నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు. ఆయన వెంట పంచాయతి సెక్రటరీ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు

## పార్వతీ మాత వార్షికోత్సవం వేడుకలు



మర్రిగూడ, మార్చి 14, ప్రభాతవార్త :

మర్రిగూడ మండలంలోని పెందుర్తి గ్రామంలో శ్రీ గణపతి సమేత పార్వతీ మాత ఆరవ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారికి కుంకుమ అర్చనలు చేశారు. మీద పండితులు హోమం తో పాటు వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి దీవెనలు తమ కుటుంబం పై ఉండాలని తమను చల్లగా చూడాలని కోరుకున్నారు.

# వేసవిలో మంచినీటి ఎద్దడిపై ముందుస్తు చర్యలు

## ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు



**కట్టంగూర్, మార్చి 14, ప్రభాతవార్త,** వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు ఆయా గ్రామ పంచాయతీలు ముందుస్తు చర్యలు తీసుకోవాలని కట్టంగూర్ ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యాలయంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో మంచినీటి ఎద్దడి, నర్సరీలో మొక్కల పెంపకం, కుక్కల బెడద నివారణపై తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పామన్ గుండ్లలో జరిగిన గ్రామ సభలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా బోర్లు, నీటి ట్యాంకులకు మరమ్మత్తులు చేయించి ప్రజలకు తాగునీటి సమస్యల లేకుండా చూడాలని సూచించారు. నర్సరీలో ఎక్కువ సంఖ్యలో మొక్కలను పెంచి గ్రామంలో విస్తృతంగా నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామంలో కుక్కల బెడద నివారణకు సంబంధిత శాఖల సహకారంతో చర్యలు తీసుకుంటామన్నారు. పెంపకందారులు కుక్కలకు గర్భనిర్ధారణ సర్జరీలతో పాటు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో సమావేశాలలో సర్పంచులు కట్టంగూర్ సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్, పామనుగుండ్ల సర్పంచి వడ్డే మాధవి సైదిరెడ్డి, కట్టంగూర్ ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, పంచాయతీ కార్యదర్శులు వడ్లకొండ అశోక్ గౌడ్, కట్టెబోయిన పెద్దయ్య యాదవ్, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# కుక్క కాట్లపై గ్రామస్థులకు అవగాహన

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 13



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కుక్క కాట్ల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు కుక్క కాట్ల నుండి ఎలా కాపాడుకోవాలి, కాటు వేసినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు మరియు అందుబాటులో ఉన్న వైద్య చికిత్సల గురించి వివరించారు. పంచాయతీ కార్యదర్శి నన్నూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కుక్క కాటు వంటి ఘటనలు జరిగితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు. అలాగే పిల్లలు మరియు పెద్దలు జాగ్రత్తగా ఉండాలని, వీధి కుక్కలను రెచ్చగొట్టకుండా ఉండాలని సూచించారు. గ్రామస్థుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చదనానికి పునాది.. నర్సరీ మొక్కల తయారీ

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 14



ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నార్కెట్‌పల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని నర్సరీలలో మొక్కల తయారీ పనులను కొనసాగిస్తూ పచ్చదనాన్ని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టారు. ఇదే సందర్భంగా గ్రామంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించారు. కుక్కల వల్ల కలిగే ప్రమాదాలపై గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ స్లోగన్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పిచ్చి కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక క్యాచర్ల సహాయంతో వాటిని వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ ) ప్రోగ్రాం కేంద్రాలకు తరలించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జెరిపోతుల భరత్ కుమార్ , వార్డు సభ్యులు ఆమనగంటి అయిలయ్య, జిల్లా మహేష్, బకరం జనార్దన్, పాలకూరి రమేష్, అనిల్ రెడ్డి, నరేష్, మణికంఠ, ఫీల్డ్ అసిస్టెంట్ అండాలు, వనసేవక్ పరమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

కట్టంగూర్, మార్చి 14, ప్రభాతవార్త,



మండల కేంద్రమైన కట్టంగూర్ లో శనివారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షా కేంద్రాలను నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్, మండల విద్యాధికారి అంబటి అంజయ్యలు సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష సిబ్బందికి, బందోబస్తు చేస్తున్న పోలీసులకు, పలు సూచనలను, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ శనివారం జరిగిన పదో తరగతి తెలుగు పరీక్షల్లో మండల వ్యాప్తంగా 441 మంది విద్యార్థులకు గాను 438 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్టు వెల్లడించారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సీఎంఓ ఆర్.రామచంద్రయ్య సందర్శించి తనిఖీ చేశారు.

# ప్రజలు చోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## కట్టంగూర్ యస్.ఐ. రవీందర్



**కట్టంగూర్, మార్చి 14 ప్రభాతవార్త,** బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో చైన్ స్నాచింగ్ లు, దొంగతనాలు పెరిగే అవకాశం ఉందని, ప్రజలు స్వయం రక్షణ చర్యలు తీసుకోవాలని కట్టంగూరు ఎస్ఐ మునుగోటి రవీందర్ సూచించారు. ఈమేరకు శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ చిన్న పిల్లలకు బంగారు గొలుసులు, కమ్మలు ధరింప జేయవద్దని, వారిని ఒంటరిగా బయటకు పంప వద్దని తల్లిదండ్రులకు సూచించారు. నిర్మానుష్య ప్రాంతాల్లో ఒంటరిగా ప్రయాణించవద్దన్నారు. రాత్రి వేళల్లో బైక్‌లపై వెళ్లేటప్పుడు భారీ బంగారు ఆభరణాలు ధరించకపోవడమే శ్రేయస్కరమ న్నారు. అపరిచితు లకు ఎట్టి పరిస్థితుల్లోనూ లిఫ్ట్ ఇవ్వవద్దని యస్.ఐ. రవీందర్ సూచించారు.




# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ దేశపాక లత రాజేష్

చిట్యాల, మార్చి 14, ప్రభాతవార్త



మున్సిపల్ ఎన్నికల్లో హామీ మేరకు తన 7 వ వార్డులో ఆడపిల్ల పెళ్లయితే ఆడపడుచు పెళ్లి కానుకగా 15116/ ఇస్తానని హామీ ఇచ్చిన హామీ ప్రకారము వార్డు కౌన్సిలర్ దేశపాక లతా రాజేష్ 7 వార్డుకి చెందిన బోల్లగిరి యాదయ్య ముత్యాలమ్మ ల కూతురి వివాహానికి రూ 15116/ అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పోకల సామ్యూల్, పోకల అశోక్, ఏసురత్నం, సుందర్, నవీన్, యాదయ్య, నాగరాజు, సుధాకర్ తదితరులు ఉన్నారు

# రమేష్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, మార్చి 14, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పందిరి రమేష్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు యాదవ్, కౌన్సిలర్లు గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, దేశపాక లత రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, బొబ్బల సందీప రామ్ రెడ్డి, దాసరి నరసింహ, జిట్టా స్వామి, పాల శివ తదితరులు ఉన్నారు.

# బీఎస్పీ నల్లగొండ పార్లమెంట్ ఇన్‌చార్జిగా మేడి వాసుదేవ్



**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 14** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నల్లగొండ పార్లమెంట్ ఇన్‌చార్జిగా మేడి వాసుదేవ ను పార్టీ నాయకత్వం నూతనంగా నియమించింది. ఈ సందర్భంగా మేడి వాసుదేవ్ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్ కు, అలాగే సహకరించిన రాష్ట్ర కమిటీ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. క్లిష్ట పరిస్థితుల్లో తనకు అండగా నిలిచిన జిల్లా కమిటీ సభ్యులు మరియు ఎల్లారెడ్డిగూడెం బీఎస్పీ నాయకులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి నాయకత్వంలో మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్ మార్గదర్శకత్వంలో తెలంగాణలో బహుజన రాజ్యం స్థాపనకు తన వంతు కృషి చేస్తానని మేడి వాసుదేవ్ ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నల్లగొండ పార్లమెంట్ పరిధిలో బీఎస్పీని మరింత బలపరచడానికి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# జిల్లాలో డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ఎలాంటి కొరత లేదు

**డొమెస్టిక్ సిలిండలను కమర్షియల్ గా వాడటం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాజిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 14** శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంధన సరఫరా పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అమెరికా ,ఇరాన్ యుద్ధం కారణంగా కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ స్టాక్స్ తగ్గినప్పటికీ జిల్లాలో డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ఏలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ స్పష్టం చేశారు.గ్యాస్ సరఫరా లేదన్న సాకుతో జిల్లాలోని హాస్టల్లు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల భోజనానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని ప్రిన్సిపాళ్లను, సంక్షేమ శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. యుద్ధం కారణంగా ఏర్పడిన ఎల్పీజీ గ్యాస్ కృత్రిమ సరఫరా కొరత నేపథ్యంలో గ్యాస్ సక్రమ సరఫరా, పర్యవేక్షణ విషయమై ప్రభుత్వం "జిల్లా స్థాయి ఇంధన సరఫరా పర్యవేక్షణ కమిటీ" ని ఏర్పాటు చేసిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, పౌరసరఫరాల జిల్లా అధికారి కన్వీనర్ గా, పోలీస్ సూపరింటెండెంట్ , రెవెన్యూ అదనపు కలెక్టర్, ఓఎంసీ రీజనల్ మేనేజర్, ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పౌరసంబంధాల అధికారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఎల్పిజి గ్యాస్ సరఫరా ఏజెన్సీల ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉంటారని తెలిపారు.అయితే డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని, కమర్షియల్ స్టాక్స్ మాత్రమే తగ్గాయని స్పష్టం చేశారు. గతంలో సిలిండర్ సరఫరాకు 21 రోజుల సమయం ఉండగా, ప్రస్తుతం గ్యాస్ ఏజెన్సీలు దానిని 45 రోజులకు మార్చడం జరిగిందన్నారు. గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు మాట్లాడుతూ యుద్ధం కారణంగా కమర్షియల్ గ్యాస్ సరఫరా కొద్దిగా తగ్గిందని, అయితే ఆందోళనతో బుకింగ్స్ ఎక్కువగా పెరిగాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డొమెస్టిక్ ఎల్ పి జి గ్యాస్ సరఫరా లో ఎలాంటి తేడాలు లేనందున డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ సరఫరా ఎట్టి పరిస్థితులలో ఆగకూడదని చెప్పారు. గ్యాస్ ఏజెన్సీలు ఎప్పటిలాగే డెలివరీ చేయాలని, ఎక్కడ డెలివరీ ఆపకూడదని, ప్రతిరోజు గ్యాస్ డెలివరీ ఉండాలని, ఏ రోజు కా రోజు డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో ఎల్ పి జి గ్యాస్ ను బ్లాక్ చేయడం, లేదా డొమెస్టిక్ సిలిండర్ లను కమర్షియల్ కు వాడడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటివరకు డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ కు వినియోగించినందుకు గాను 22 మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ డ్రైవ్ నిరంతరం కొనసాగుతుందని ఆయన చెప్పారు . ప్రజలు అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని, అవసరం ఉంటేనే బుక్ చేసుకోవాలని, అలాగే హాస్టళ్ళు, పాఠశాలల ప్రిన్సిపాల్స్ సైతం ఆందోళనలకు గురై నెలరోజులకు సరిపడా గ్యాస్ ముందే బుక్ చేయవద్దని, వారానికి సరిపడా గ్యాస్ ను మాత్రమే బుక్ చేయాలని,వారం తర్వాత తిరిగి బుక్ చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా కమర్షియల్ గ్యాస్ సరఫరా అవుతున్న జిల్లాలోని అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకు గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైతే కమర్షియల్ స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు జిల్లా స్థాయి కమిటీ తీర్మానం చేసింది. ఏ ఎస్ పి రమేష్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాంపతి, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, కేజీబీవీ, మహాత్మ జ్యోతిబాపూలే ,మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్లు, సంక్షేమ హాస్టళ్ల ఆర్సివోలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నల్గొండ మార్కెట్ చైర్మన్ పదవీకాలం 6 నెలలు పొడగింపు

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ**

**మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన**

**మార్పిడి చైర్మన్ జూకూరి రమేష్**



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 14** నల్లగొండ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడగించారు ఈ మేరకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిగా నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తిప్పర్తి మండలానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన అనుచరుడు జూకూరి రమేష్ కు అవకాశం దక్కింది 2024 మార్చి 12న నల్లగొండ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం బాధ్యతలు చేపట్టగా రెండు సంవత్సరాల పదవి కాలం ఈనెల 12న ముగిసింది పాలకవర్గం పదవి కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించడం పట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ పాలకవర్గం తరఫున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి కోమటిరెడ్డి సహకారంతో రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తానని తెలిపారు మార్కెట్ నిధులతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో రైతులకు లబ్ధి చేకూర్చే కార్య క్రమాలను చేపడతారని పేర్కొన్నారు ఈ సందర్భంగా సహకరించిన తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుఫ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు

## మిత్రుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల పరామర్శ



**కట్టంగూర్, మార్చి 14, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రంలోని రాంనగర్ నకు చెందిన యర్కల సైదులు గౌడ్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని శనివారం యర్కల సైదులు గౌడ్ మిత్రులు, క్లాస్మేట్స్ పరామర్శించారు. ఈ సందర్భంగా సైదులు గౌడ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి ఆయన భార్య యర్కల లక్ష్మిని, కుమారులు యర్కల శివ ప్రసాద్ గౌడ్, యర్కల సాయికుమార్ గౌడ్ లను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వనం మంజుభార్గవి, నాగోజు గోవిందమ్మ, వాలుగొండ గోపమ్మ, సంగెం కవిత, యస్.ధనలక్ష్మి, పిన్నపురెడ్డి అనిత, దోరేపల్లి ఏడుకొండలు, ఐతగోని లక్ష్మీనారాయణగౌడ్, సుంకరబోయిన ఎల్లయ్య, నిమ్మనగోటి శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మేడి శ్రీనివాస్, కానుగు సైదులు, కానుగు రమేష్ చంద్ర, బొడ్డుపల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు ప్రశాంతం

**100 శాతం హాజరు**

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 14 నార్కెట్‌పల్లి మండల పరిధిలో నిర్వహించిన పదో తరగతి పరీక్షలు శాంతియుతంగా జరిగాయి. మొత్తం 729 మంది విద్యార్థులు పరీక్షలకు నమోదు కాగా అందరూ హాజరై పరీక్షలు రాశారు. ఒక్క విద్యార్థి కూడా గైర్హాజరు కాలేదు.కేంద్రాల వారీగా చూస్తే నార్కెట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 మందికి 180 మంది, ఎస్పీఆర్ పాఠశాలలో 240 మందికి 240 మంది, శ్రీ చేతన పాఠశాలలో 141 మందికి 141 మంది, అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 73 మందికి 73 మంది, బీ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 95 మందికి 95 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.మొత్తంగా 729 మంది విద్యార్థులకు 729 మంది హాజరుకావడంతో మండలంలో పదో తరగతి పరీక్షలకు 100 శాతం హాజరు నమోదైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించబడ్డాయని వారు పేర్కొన్నారు.

# నల్లగొండ వార్త

## ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా పదవ తరగతి పరీక్షలు సవ్యంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ .**



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 14** శనివారం పదవతరగతి పరీక్షలు ప్రారంభం కాగా, నల్గొండ జిల్లా కేంద్రం లోని సైంట్ ఆల్ఫాన్స్,నల్గొండ మండలం దోమలపల్లి జెడ్ పి హెచ్ ఎస్,మునుగోడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.అన్ని కేంద్రాలలో విద్యార్థుల హాజరు,గైర్హాజరు వివరాలను సంబంధిత పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లను అడిగి తెలుసుకున్నారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీరు ఏర్పాటు చేయాలని,వేసవి దృష్ట్యా కుండలలో చల్లటి నీరు ఉంచాలని,టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.విద్యార్థులను ప్రధాన గేట్ వద్ద పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి పంపించాలని చెప్పారు.ప్రశ్నపత్రాలు,జవాబు పత్రాల డిపాజిట్ ను పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాలవద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రంలోకి ఇతరులేవరు వెళ్లకుండా చూడాలని అన్నారు.పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల జీరాక్స్ కేంద్రాలు మూసివేసేలా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు.జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగరాదని,పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు.

## వీధి కుక్క రక్షణకై ప్రజలకు అవగాహన కార్యక్రమం

నల్గొండ రూరల్ ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామ పంచాయతీలోని బొడ్రాయి వద్ద సర్పంచ్ సల్వాది సైదులు ఆధ్వర్యంలో వీధి కుక్కల రక్షణకై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని వీధి కుక్కల మరియు పిచ్చి కుక్కలను గుర్తించి ఏబీసీ సెంటర్లకు క్యాచర్స్, వెటర్నీ శాఖ ద్వారా తరలించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వీధి కుక్కలను, గుర్తించి వాటికి టీకాలు జంతు జనన నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామంలోని పెంపుడు కుక్కల సర్వే నిర్వహించి టీకాలు వేయించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుంకరి సుమలత మోహన్ రావు, గ్రామ పాలకమండలి సభ్యులు పేరెపల్లి సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది చింత రవి, బొజ్జ వెంకటయ్య, గ్రామ వాచర్స్ బొంగరాల జయమ్మ, షేక్ గోరిబీ, గ్రామస్తులు పాలకూరి ఉమా, సుంకరి సుజాత సైదులు, కొప్పు సాలయ్య, ఎరకల శివ తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధియే లక్ష్యం

**బీబీనగర్, మార్చి 14 ప్రభాతవార్త**

గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ తెలిపారు. మండలంలోని మహదేవపురం గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవనం నిర్మాణ పనులకు మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన పూజలు చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాకేష్, ఉప సర్పంచ్ చెవుల భవాని కరుణాకర్ రెడ్డి, వార్డు సభ్యులు గాండ్ల రమేష్, మునిగళ్ల నాగమణి జంగయ్య, మునిగళ్ళ కృష్ణ, వెంగళ రాజశేఖర్ రెడ్డి, దండెం జహంగీర్, నాయకులు బాల్ రెడ్డి, శివారెడ్డి, వేణుగోపాల్, భూపాల్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, శ్రీనివాస్, సత్తిరెడ్డి, స్వామి రెడ్డి, ఆంజనేయులు, స్వామి గౌడ్, వెంకటేష్, రవి, నగేష్, అశోక్, నరేందర్, భాస్కర్, రమేష్, మధు, వంశీ, జగన్, రాము, మహిళా సంఘం అధ్యక్షురాలు సప్పిడి పావని తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేదల పాలిటి వరం

**బీబీనగర్, మార్చి 14 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పేదల పాలిటి వరం లాంటిదని సర్పంచ్ బింగి అలివేలు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో ప్రజా పాలనలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ గృహప్రవేశం చేయడం జరిగింది. లబ్ధిదారులకు పట్టువస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలకూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు గడ్డం బాల్ రెడ్డి, గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, ఉపసర్పంచ్ జాన సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఈసారపు అచ్చయ్య గౌడ్, వనం కొండల్ గౌడ్, కుశంగల దశరథ, దొనకొండ శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, ఈసారపు కృష్ణ గౌడ్, అంకర్ల అశోక్, గొట్టముక్కుల అశోక్ చారి, ఈసారపు రవికుమార్ గౌడ్, ఆంజనేయులు చారి, బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నీటి మధ్య ధైర్యం

**ఇంట్లో తండ్రి శవం...పరీక్ష కేంద్రంలో కొడుకు**

**గుండెపోటుతో మరణించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**





జీవితంలో కొన్ని క్షణాలు మనసును కలచివేస్తాయి.. మనిషి ధైర్యాన్ని పరీక్షిస్తాయి. అలాంటి హృదయవిదారక సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో చోటుచేసుకుంది. ఇంట్లో తండ్రి మృతదేహం ఉండగానే, కన్నీటి బాధను గుండెల్లో దాచుకుని తన భవిష్యత్తు కోసం పదో తరగతి తొలి పబ్లిక్ పరీక్షకు హాజరైన ఒక విద్యార్థి మనోధైర్యం అందరినీ కదిలించింది. గుండాల మండలం వస్తాకొండూరు గ్రామానికి చెందిన కూరెళ్ల ఎల్లయ్య స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల పట్ల ప్రేమతో, కుటుంబం పట్ల బాధ్యతతో జీవించిన ఎల్లయ్య శుక్రవారం రాత్రి ఆకస్మికంగా గుండెపోటుతో కన్నుమూశారు. ఈ ఘటనతో కుటుంబం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. పరీక్ష ముగిసిన అనంతరం ఇంటికి చేరుకున్న హర్షవర్ధన్ కుటుంబ సభ్యులతో కలిసి తన తండ్రి ఎల్లయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. ఆ క్షణం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించింది. విషాదాన్ని జయించి బాధ్యతను ముందుంచిన ఈ బాలుడి ధైర్యం గుండాల, మోత్కూరు ప్రాంత ప్రజలను కదిలించింది. "చదువే తన తండ్రికి నిజమైన నివాళి" అనే సంకల్పంతో పరీక్ష రాసిన హర్షవర్ధన్ కథ ఇప్పుడు ప్రతి ఒక్కరికి ప్రేరణగా మారింది. విషాదంలోనూ వెలిగిన ధైర్యం.. ఒక కొడుకు తన తండ్రికి ఇచ్చిన గొప్ప గౌరవం ఇదే.

# గ్రామ అభివృద్ధికి సహకరించండి

**: సర్పంచ్ కట్ట ఉమాదేవి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేను కలిసిన : మండల కేంద్ర గ్రామపంచాయతీ సభ్యులు గ్రామంలో సమస్యలు తీర్చాలని వినతి పత్రం....**

**బొమ్మలరామారం మార్చి 14 ప్రభాతవార్త :**



బొమ్మలరామారం మండల కేంద్ర అభివృద్ధికి సహకరించాలని స్థానిక సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్. వార్డు సభ్యులు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను శనివారం యాదగిరిగుట్ట లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామ సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో స్మశాన వాటిక. చుట్టూ ప్రహరీ గోడ నిరుపయోగంగా ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఐటీ విద్యార్థుల కోసం లేక డిగ్రీ కళాశాల కోసం కేటాయించాలని కోరారు. బీసీ హాస్టల్ భవన స్థలాన్ని కొత్తగా మార్కెట్ భవనాన్ని ఏర్పాటు చేయాలని. గ్రామంలో కొంగుబంగారంగా కొలిచే గట్టు మైసమ్మ తల్లి గుడి కి మండల కేంద్రం నుండి గుడి వరకు బీటీ రోడ్డు ను వేయించాలని. గ్రామపంచాయతీ గ్రామ ఉపసర్పంచ్. వార్డు సభ్యులతో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని బొమ్మలరామారం మండల కేంద్రాన్ని అభివృద్ధి పరచడానికి నిధులు కేటాయిస్తానని మండల కేంద్ర కాంగ్రెస్ నాయకులు కూడా తనని కలవడానికి వచ్చినప్పుడు అల్లా మండల అభివృద్ధి పరచాలని నిధులు కేటాయించాలని అడుగుతూనే ఉంటారని నిధులు ఇచ్చే హామీ నాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో.. ఉపసర్పంచ్ ఎల్లబోయిన జంగయ్య సహకార సంఘం మాజీ చైర్మన్ యాదవ్. మాజీ ఉపసర్పంచ్ బేతాళ శ్రీనివాసులు. మాజీ ఎంపీటీసీ మైలారం రామకృష్ణ. మాజీ భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ. దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ కుక్క దువ గణేష్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాదుల ప్రవీణ్ వార్డు సభ్యులు బండి సంధ్యా నవీన్ గౌడ్. బైరబోయిన మల్లేష్ యాదవ్. బేతాళ బాల నరసింహ. పండుగ రామకృష్ణ. జూపల్లి సునీత విజయరాములు. పల్లె బాబితా. శాదం భాస్కర్. తుడుం యాదగిరి. రాంపల్లి సంతోష ప్రవీణ్. గ్రామ నాయకులు పాల్గొన్నారు...

# ముస్లింలకు దుస్తువుల పంపిణీ

**గుండాల, మార్చి 14 ప్రభాతవార్త**

: మండలంలోని వంగాల గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సామరస్య వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిప్పలపల్లి యాదమ్మ నరసింహ ముస్లిం కుటుంబాలకు బట్టలు అందజేశారు. ఉప సర్పంచ్ జటంగి రాజు, వార్డు సభ్యులు సోమనర్సయ్య, నరసింహ, విజయ, సుకన్య, గ్రామ కార్యదర్శి అనిత పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో మత సామరస్యాన్ని కాపాడుతూ పండుగలను అందరూ కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# గ్యాస్ కొరత లేదు.. ప్రజలు ఆందోళన చెందవద్దు

**మోత్కూరు మార్చి 14 ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ కొరత లేదని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. శనివారం మోత్కూరు మున్సిపాలిటీలో పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడానికి వచ్చిన ఆయన, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో గ్యాస్ సరఫరాపై కలెక్టర్, ఎస్పీ మరియు పౌరసరఫరాల అధికారులతో సమీక్ష నిర్వహించారని, జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 గ్యాస్ ఏజెన్సీలలో తగినంత స్టాక్ అందుబాటులో ఉందని ఆయన వివరించారు. మోత్కూరులో శుక్రవారం 686 మంది బుకింగ్ చేసుకోగా అయితే గ్యాస్ దొరకదనే భయంతో బుకింగ్ లేని వారు కూడా భారీగా తరలిరావడంతోనే రద్దీ ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ రోజు కూడా 524 బుకింగ్‌లకు గాను పంపిణీ సజావుగా సాగుతోందని వెల్లడించారు. గ్యాస్ బుక్ చేసుకున్న వారికి వచ్చే ఓటీపీ చూపిస్తేనే సిలిండర్ పంపిణీ చేస్తారని, నిబంధనల ప్రకారం పట్టణాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల తర్వాతే తదుపరి బుకింగ్‌కు అవకాశం ఉంటుందని ఆయన గుర్తు చేశారు. గృహ అవసరాలకు వాడే సిలిండర్లను హోటళ్ళు, ఇతర వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, పోలీసు బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తాయని హెచ్చరించారు. ఏజెన్సీలు తమ పరిధిలోని వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రతిరోజూ బుకింగ్‌లు, స్టాక్ వివరాలను ప్రజలకు తెలియజేయాలని ఆర్డీవో సూచించారు

# పదవ తరగతి పరీక్షా కేంద్రం తనిఖీ చేసిన భువనగిరి ఆర్డీఓ

**మోత్కూర్ మార్చి 14 ప్రభాతవార్త:**



పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా అధికారులు తగిన వాతావరణం కల్పించాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా గమనించారు. గదుల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను, స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్షలు సజావుగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద్ రాయుడు పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# కళాశాల మైదానంలో సమస్యలు పరిష్కరించాలి

**భువనగిరి రూరల్ మార్చ్ 14 ప్రభాతవార్త**

భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలోని పలు సమస్యలు పరిష్కరించాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా, ఐమాక్స్ లైట్లు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, మైదానంలోని శానిటేషన్ పరిశుభ్రత, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జి బాబురావు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ, మార్చి 14. ప్రభాతవార్త:.**

గ్రామాల సమూల సమగ్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే ప్రతిష్టాత్మంగా చేపట్టిన" ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రజాభాగస్వామితో చేపట్టి సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ డివిజనల్ పంచాయితీ అధికారి మైనేని రాఘవరావు అన్నారు. కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా శనివారం మిర్యాలగూడ మండలంలోని ముల్క ల కాల్వ గ్రామంలో వన నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రభుత్వ వ్యతిరేకించిన పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయితీ పాలకమండలి గ్రామంలో



సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంపీ ఓ మాతం గి రమేష్, సర్పంచ్ కొండా శ్వేత జోషి గౌడ్, ఉప సర్పంచ్ జానీ, మాజీ సర్పంచి భోగబోయిన రాజు యాదవ్, పంచాయతీ కార్యదర్శి లింగంపల్లి వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండరు ప్రకటించాలి

**మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త**

ఈ నెల 16 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండరు ప్రకటించాలని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ కోరారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చిందని, నేటికీ అమల్లోకి తెలేదు అన్నారు. మార్చి 16 నుంచి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగుల పక్షాన ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ సంఘం రాష్ట్ర



ఉపాధ్యక్షులు పొలగాని వెంకటేష్ గౌడ్, లవన్ కుమార్, రవి గౌడ్, రాపోలు రాంబాబు, నాగార్జున్, సందీప్, స్వప్న, గాయత్రి, అనూష, అను పల్లవి, శ్వేత, దీప, లక్ష్మి మేఘన, నాగరాజు, మోన్యనాయక్, రాము, రాజశేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారులకు నాణ్యమైన రుచికరమైన హలీమ్ ను అందించాలి

**మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త**

పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న చౌరస్తా కేఫ్‌లోగయాస్, యూనస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హలీమ్, హరీస్ సెంటర్‌ను బిఆర్ఎస్ నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్ధార్థ సందర్శించారు. ఈసందర్భంగా నిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన రుచికరమైన హలీమ్ అందించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ఉత్తమ ప్రమాణాలతో హలీం తయారు చేసి అందించాలని కోరారు. ఈ సందర్భంగా నల్లమోతు



సిద్ధార్థ, కౌన్సిలర్లకు గయాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిలర్లు ఇలియాస్ ఖాన్, వజ్రం, మాజీ కౌన్సిలర్ మాజిద్,మాజీ వైస్ చైర్మన్ మగ్దూం, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షోయబ్, 29 వ వార్డు ఇంచార్జ్ మస్తాన్, నాయకులు నాహీద్, అసిన్, ఇమ్రాన్, అయాజ్, బిక్కన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన "పది" పరీక్షలు



**మిర్యాలగూడ,మార్చి 14 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలో శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని 12 కేంద్రాలను ఏర్పాటు చేయగా పకడ్బందీ ఏర్పాట్ల నడుమ లాంగ్వేజ్ 1 తెలుగు పేపర్ సజావుగా నిర్వహించారు.12 కేంద్రాలలో 2,863 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానుండగా ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి ధర్మానాయక్ తెలిపారు.పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సెంట్ మేరీ బాలికల హైస్కూల్, భారత్ హైస్కూల్, హౌసింగ్ బోర్డ్ లో గల చైతన్య హై స్కూల్, బకల్ వాడి హైస్కూల్, ఎస్.పి.ఆర్. హైస్కూల్, కాకతీయ కాన్సెప్ట్ హైస్కూల్, సంతోష్ నగర్ లో గల అభ్యాస్ టెక్నో హైస్కూల్, కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య హైస్కూల్, సంతోష్ నగర్ లోగల శివాని హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లలో పరీక్ష కేంద్రాలను మిర్యాలగూడ మండల విద్యాధికారి డి.ధర్మానాయక్ తో పాటు నల్గొండ జిల్లా డిసిఇబి సెక్రెటరీ స్క్వాడ్ అధికారులు కే. శ్రీనివాస్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.. అన్ని పరీక్ష కేంద్రల వద్ద పోలీసులను నియామకం చేయడం జరిగింది. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లో మూసివేశారు.

## నేటి తరాలకు నాటికలు ఎంతగానో దోహదపడతాయి

**మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త**

మన సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి మేలుకొలిపే విధంగా సాంఘిక పద్య నాటికలు ఎంతగానో దోహద పడతాయని రిటైర్డ్ ఉపాధ్యాయులు కవి రచయిత వారణాసి ఆంజనేయులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్.. మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీలు శనివారం (ఆరవ రోజు) శనివారం తెలంగాణ నాటక సమాఖ్య సూర్యాపేట ఉపాధ్యక్షులు విలకత్తుల పుల్లయ్య తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. పద్యాల ద్వారా తెలుగు భాషలోని మాధుర్యం, స్పష్టమైన ఉచ్చారణ పదజాలంపై పట్టు పెరుగుతుందన్నారు. నాటికల్లోని ఇతివృత్తాలు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత మానవీయ సంబంధాల పట్ల అవగాహన కలిగిస్తాయన్నారు. నేటి కార్యక్రమంలో భాగంగా మొదట చిన్నారులచే నృత్య కార్యక్రమాలు అనంతరం "శ్రీ ఖడ్గతిక్కన" పద్య నాటకం డాక్టర్ రామన్ ఫౌండేషన్ శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ వారిచే ప్రదర్శించారు. అనంతరం నటీనటులకు, సాంకేతిక నిపుణులకు శాలువాలతో సన్మానించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. తదుపరి డాక్టర్ రామన్ ఫౌండేషన్ శ్రీ సాయిబాబా నాట్యమండలి వారిచే ఇది కొత్త కథ సాంఘిక నాటిక ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మి నారాయణశర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్,టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.




## లింగరాజు కి నేషనల్ అవార్డు

**మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త**



మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన కొరపిడత లింగరాజు యాదవ్ కి నేషనల్ అవార్డు దక్కినట్లు శనివారం తెలిపారు. రాజు చేస్తున్న రక్తదాన సేవలను గుర్తించిన బీహార్ ప్రభుత్వం ఇటీవల గయాజీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రాజు కి రక్తదాన్ మహదాన్ నేషనల్ అవార్డు ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. ఇది మన మిర్యాలగూడ ప్రజలకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు.

## గ్రామాల సమగ్రా భివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**మిర్యాలగూడ, మార్చి 14. ప్రభాత వార్త:.**

గ్రామాల సమగ్రా భివృద్దే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తు ల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) అన్నారు. మండలంలోని తుంగపాడు గ్రామంలో శనివారం రూ 15 లక్షల విలువ చేసి సీసీ రోడ్డు పనులను ఎంపి ల్ సి కేతావత్ శంకర్ నాయక్, స్థానిక సర్పంచ్ బెదుడూరి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని అందులో భాగంగానే" ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక " 99 రోజుల కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు భారీ కోలాటంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ, సూది రెడ్డి శేఖర్ రెడ్డి, కంచుగంట్ల లింగయ్య యాదవ్, మచ్చ వెంకన్న, బలరాం నాయక్, కరుణాకర్ రెడ్డి, సజ్జల మన్మథ రెడ్డి,చెన్నారెడ్డి, రెమడాల శ్రీనివాస్, ఆశీర్వాదం,శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## ఉమ్మడి కాల్వపల్లిలో గంగదేవర జాతరకు ముమ్మర ఏర్పాట్లు

**మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త**



యాదవ కులస్తుల అరాధ్యదైవమైన గంగదేవర (గంగమ్మ) జాతరకు మిర్యాలగూడ మండలం ఉమ్మడి కాల్వపల్లి గ్రామంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉమ్మడి కాల్వ పల్లి యాదవ సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ యాదవ్, పెద్ద గొల్ల ఉగ్గిడి వెంకటయ్య యాదవ్ లు శనివారం మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లిలో గుడి వద్ద ఏర్పాట్లు పరిశీలించి మాట్లాడారు. అమ్మవారి దీవెనలతో గత 14 ఏళ్లుగా గ్రామస్తుల పాడిపంటలు వృద్ధి చెంది సుఖశాంతులతో ఉంటున్నారని పేర్కొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే తమ అరాధ్య దైవమైన అమ్మవారి జాతర గజ్జెల లాగులు ధరించి బేరిల మోతల నడుమ ఈ నెల 15 ఆదివారం బోనాల గంపలు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ జాతరకు ఊట్లపల్లి, ఆలగడప, యాద్గార్పల్లి తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజర వుతున్నందున గుడి వద్ద తాగునీటి వసతి, పారిశుద్య పనులను చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

### సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు

**నేరేడుచర్ల మార్చి 14 ప్రభాతవార్త** వేసవికాలంలోతాగునీటికి సాగునీటికి ఇబ్బంది రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు, శనివారం ఆయన నేరేడుచర్లలో జరిగిన సిపిఐ పార్టీ ప్రజాసంఘాల సమావేశంలో మాట్లా డుతూ తాగునీటికి ఎద్దడి రాకుండా ఈ ప్రాంతంలో ఉన్న అన్ని చెరువులను నింపాలని చేపలు పట్టే వంకతో కాంట్రాక్టర్లు చెరువులు ఖాళీ చేయకుండా చూడాలని ఎవరైనా రాత్రివేళలో దొంగతనంగా చెరువులు ఖాళీ చేపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ యాసంగి పంటకు చివరి భూములకు నీరు అందేలా చూడాలని పొలాలు ఈ నెలాఖరు వరకు కోతకు వస్తాయని ఇప్పుడు నీరు చాలా అవసరం కాబట్టి ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణలో నీరు అందేలా ప్రత్యేక శ్రద్ధ



వహించాలని ఒకపక్క తాగునీరు మరోపక్క సాగునీరుకు ఆటంకం జరగకుండా చూసుకోవాలని కోరారు ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త

## తెల్లవారుజామున పొగ మంచు..... మధ్యాహ్నం ఎండ తీవ్రత

**నేరేడుచర్ల మార్చి 14 ప్రభాతవార్త**



తెల్లవారుజామున పొగ మంచుతో నిండి ఉండడం, మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రతతో వింత వాతావరణ నెలకొన్నది, నేరేడుచర్ల పట్టణంలో శనివారం తెల్లవారుజామున దట్టమైన పొగ మంచు వ్యాపించడంతో ద్విచక్ర భారీ, వాహన చోదకులు, ఉదయం వాకింగ్ చేసే వారు ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించగా తీవ్ర అసౌకర్యానికి గురైనారు, ఉదయం దట్టమైన పొగ మంచుతో నిండి మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది, ఒకే రోజు ఉదయం చలి వాతావరణం మధ్యాహ్నం వేసవి తాపం అధికంగా ఉండడంతో వింత వాతావరణంలో ప్రజలు సతమతమైపోతున్నారు,

# పెంచికల్ దిన్న ఊర చెరువు నీరు వృధా చేయవద్దు

**నేరేడుచర్ల మార్చి 14 నేరేడుచర్ల**



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న ఉర చెరువు నీటిని చేపల చెరువు పేరుతో వృధా చేయవద్దని రైతుల కోరుతున్నారు, ఈ చెరువు కింద సుమారు 80 ఎకరాలు సాగు అవుతుంది ప్రస్తుతం వరి సాగు పొట్ట దశలో ఉన్నందున మీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, రానున్న వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి నెలకోనే పరిస్థితి ఉందనిచేపలు పట్టడం కోసం తూము ద్వారా నీటిని తరలించి వృధా చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు, ఈ విషయాన్ని ఎన్ ఎస్ పి అధికారుల దృష్టికి తీసుకువచ్చి నీటిని తరలించి వృధా చేయకుండాచర్యలుతీసుకున్నామన్నారు, చెరువులో చేపలు పట్టడానికి మాత్రమే అనుమతి తీసుకున్నారని చెరువు నీటిని తరలించి వృధా చేయవద్దని గతంలో చెరువు నీటిని తూము ద్వారా తరలించడానికి ప్రయత్నించగా అడ్డుకున్నామని తిరిగి నేడు తరలించడానికి ప్రయత్నించగా ఇరిగేషన్ శాఖ అధికారులు దృష్టికి రాగా సంబంధిత అధికారులు వచ్చి చర్యలు తీసుకున్నారని రైతులు పేర్కొన్నారు, నీటిని తరలించే విషయం రైతులు ఫిర్యాదు చేస్తే తగు చర్య తీసుకుంటామని ఎన్ఎస్ పి అధికారులు పేర్కొన్నారు

# ఇందిరమ్మ మోడల్ కాలనీ అర్హుల ఎంపిక డ్రాఫ్ట్ ప్రకటన

### జాబితాపై సర్వత్ర విమర్శలు

### అధికారుల తీరుపై పేదల,అర్హులపై ఆగ్రహం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 14, ప్రభాత వార్త:** హుజూర్నగర్ మున్సి పాలిటీ పరిధిలోని ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో నిర్మించిన 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల కు పట్టణంలోని 28 వార్డులకు చెందిన అర్హులైన ఎంతోమంది కూలీలు వివిధ వర్గాల పేదలు దరఖాస్తు చేసుకోగా గత కొన్ని రోజులుగా ఆయా వార్డుల లో పర్యటించి అధికారులు సర్వే పరిశీలన చేసి 805మందిని అర్హులుగా గుర్తించిన ట్లు రెవిన్యూ అధికారులు డ్రాఫ్ట్ జాబితా ద్వారా తెలిపారు. ఈ జాబితాలో ఏమై నా అభ్యంతరాలు ఉంటే మూడు రోజు లలో తెలపాలని వారు కోరారు. కాగా అధికారులు ప్రకటించిన రాజీవ్ కాలనీ ఇందిరమ్మ సింగిల్ బెడ్ రూమ్ 805 మంది లబ్దిదారుల ఎంపిక డ్రాఫ్ట్ జాబితా మొత్తం పైరవీ కారులకు అనుకూలంగా ఉందని, కొంత మంది అధికారులు అనర్హులను అర్హులు గా ఎంపిక చేశారని నిజమైన అర్హులు పేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అందరికీ సమాన న్యాయం జరగలేదని, కొన్ని కుటుంబాలకు పూర్తి స్థాయి లో అర్హత ఉన్న అసలే ఇల్లు దక్క కపోగా, కొన్ని వార్డులలో ఒకే ఇంటి పేరుతో పాటు ఒకే కుటుంబాల



అనర్హులతో పాటు ఇద్దరు ముగ్గురితో పాటు పార్టీ నేతలకు అనుచరులను మాత్రమే ఎంపిక చేశారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలు గా ఆశతో ఇందిరమ్మ సొంత ఇంటి కోసం దరఖాస్తు లు చేసుకున్న వారి వివరాలు పూర్తి స్థాయి లో పరిశీలించ కుండా,అసలు తెలుసుకోకుండానే స్థానిక అధికార పార్టీ నేతలు ఒత్తిడితో జాబితా రూపొందించడం జరిగిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఇంది రమ్మ పథకాలలో లబ్ధి పొందిన వారికే తిరిగి మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు వివారి తప్ప నిజమైన అర్హులకు ఇవ్వలేదని ప్రభుత్వ పథకాలలో పేదలకు ఎప్పుడు అన్యాయమే జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యుడు,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హులైన పేదలను గుర్తించే విధంగా చర్యలు తీసుకొని అర్హులకే ఇండ్లు ఇవ్వాలని, ఎన్నో సంవ త్సరాల నుంచి ఇందిరమ్మ సొంత ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పలువురు పేద లు కార్మికులు, కూలీలు కోరుతున్నారు

## 99 రోజుల మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్యక్రమాలు

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 14, ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ మున్సి పాలిటీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా శనివారం మున్సిపాలిటీలోని 8,18, 22, 28 వార్డు లలో ప్రత్యేక పారి శుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే స్థానికులకు పారిశుద్ధ్యం నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ బి. శ్రీనివాస్, 8 వ వార్డు కౌన్సిలర్ కోల ఉదయభాను,18వ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య, 22 వ వార్డ్ కౌన్సిలర్ అమరబో యిన ఊహ్,28 వ వార్డు కౌన్సిలర్ నందిగామ శ్రీనివాస్, శానిటరి ఇన్స్పెక్టర్ మేడిగ .అశోక్, వార్డు ఆఫీసర్లు హర్షవర్ధన్, సత్యనారాయణ, నరేందర్, గోపయ్య కార్యాలయ మెప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, స్థానిక వార్డుల ప్రజలు పాల్గొ న్నారు

# అంగరంగ వైభవంగా శ్రీకళ్యాణ వెంకటేశ్వరుని రథోత్సవం

**మేళ్ళచెరువు మార్చి 14 ప్రభాతవార్త:**

స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగరాకాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయములో శనివారం 28వ కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో



భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి, ఆహోబిలజీయర్స్వామి, దేవనాథజీయర్స్వామి ప్రత్యక్షపర్యవేక్షణలో రథోత్సవం, మహాపూర్ణాహుతి, శ్రీచక్రస్నానం, శ్రీపుష్పయాగం, ద్వాదశ ఆరాధన, ద్వాదశ అవరణము, శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, అభిషేకములు, మంగళహారతులు, పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు, వేద పండితుల మంత్రోచ్ఛరణతో, మేళతాలముల మంగళవాయిద్యములతో భక్తుల గోవిందనామ స్మరణతో, భజన కోలాటములతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు, శ్రీకుమారి, మునగాల రామమోహనావు, అరుణ, యరబెల్లి మురళిమోహనరావు, పటేల్, కావవరపు బాబురావు, నిర్మల, సుధాకర్రావు, విజయలక్ష్మి, నందనమూడి శ్రీనివాసరావు, అనురాధ, శ్రీరామ్, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, ముడుంబై వెంకటక్రిష్ణమాచార్యులు, రంగనాధాచార్యులు, మధు సూధనాచార్యులు, కల్వకుంట్ల వరప్రసాదాచార్యులు, రంగరాజ భట్టర్ స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామివారి శిష్యబృందం, షంశాబాద్ వేదపాఠశాల విద్యార్థులు, పరిశ్రమ అన్నివిభాగాల అధికారులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధుల విడుదల్లో జాప్యం చేయవద్దు

**నేరేడుచర్ల మార్చి 14 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వంరైతుబంధు నిధుల విడుదల్లో చాపిఎం చేయవద్దని తెలంగాణ రైతు సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సామాజిక కార్యకర్త సుంకర క్రాంతి కుమార్ కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రబీ సీజన్ పంట చేతికొచ్చే సమయం ఆసన్నమైనప్పటికీ ప్రభుత్వం రైతులకు రైతుబంధు వేయకపోవడం సమంజసం కాదని, గత 12 ఏళ్లుగా ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూసి అప్పు చేసి మరి వ్యవసాయం చేస్తున్న పరిస్థితిని గమనించైన వెంటనే నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## స్వామివారిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

యాదగిరిగుట్ట మార్చి 14 (ప్రభాతవార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసిం హ స్వామి దేవస్థానంలో శని వారం జయశంకర్ భూపాల పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూల మాలతో స్వాగతం పలికారు. గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు ఘనంగా ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మాధవా చా ర్యులు,శ్రీనాథ ఆచార్య లు వేద పండితులు అధికారులు సీతారామాచా ర్యులు తదిత రులు పాల్గొ న్నారు.

## పలు అభివృద్ధి పనులకు ఐలయ్య శ్రీకారం

మోటకొండూర్, మార్చ్ 14, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా శనివారం ఆయన మోటకొండూర్ మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని రాయికుంట పల్లి, ఆరెగూడెం, దిలావర్పూర్, ఇక్కుర్తి,మాటూరు,వర్టూరు, చందే పల్లి, చామపూర్,చాడ, ,ముత్తిరెడ్డిగూడెం,కాటేపల్లి తదితర గ్రామాలలో సుమారు 2 కోట్ల నిధులలతో సి సి రోడ్ల నిర్మాణాలకు,కోటి 50 లక్షలతో మహిళ సంఘబంధం కార్యాలయాల భవనా లకు, 50 లక్షలతో అంగన్ వాడి భవనాలు శంకుస్థాపనలు చేస్తూ, పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవే శాలలో పాల్గొని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గంను అభివృద్ధిలో ముందుం చుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పీ డీ వో ఇందిర, సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కే రాజేంద్ర ప్రసాద్,ఆర్ ఐ లు రామారావు, ఆసిఫ్, మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ కొంతం మోహన్ రెడ్డి,ఆలేర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండు రంగయ్య గౌడ్,కంకాల ఎలెం దర్,సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి, సర్పంచులు భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, పచ్చిమట్ల జయమ్మ మదర్ గౌడ్,దివ్య మకర జ్యోతి కార్తీక్, కందుల స్వామి, జెన్నె సిద్దులు,సరిత,వాకిటి లింగా రెడ్డి,బోట్ల నగేష్, గోలను అంజయ్య, బుడిగె బాలరాజు, వార్డ్ సభ్యులు జూకంటి మధు, ఉప సర్పంచ్లు, సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొ న్నారు.

## ఆలేరు రెవెన్యూ డివిజన్ పై ఎమ్మెల్యే స్పందించాలి

ఆలేరు, మార్చి 14, ప్రభాతవార్త :

ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆలేరు అభివృద్ధికి రెవెన్యూ డివిజన్ అవసరమని పేర్కొన్నారు. త్వరలో అధికార ప్రకటన



చేయకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశం లో కన్వీనర్ పసుపు నూరి వీరేశం, కో కన్వీనర్లు మొరిగాడి చంద్రశేఖర్, పుట్ట మల్లేష్, మధు, కామెడీ కారి అశోక్, కెమిడీ ఉప్పలయ్య, వడ్డేమాన్ నరేందర్, బాంబే రవి, కిమిడి ఉప్పలయ్య, ఎలుగల కుమారస్వామి, కుర్షిత్ పాషా, మంచన మల్లేశం, నెమలి అంజిబాబు, పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట లో పెరిగిన భక్తుల రద్దీ





యాదగిరిగుట్ట మార్చి 14 ప్రభాతవా

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శనివారం భక్తుల రద్ది పెరిగింది. దీంతో ఆలయ పరిసరాలు క్యూలైన్లు గర్భాలయం శీఘ్రదర్శనం విష్ణు పుష్కరిణ తదితర ఆలయ పరిసరాలని భక్తులతో కిటకిటలాడాయి విష్ణు పుష్కరిణలో భక్తులు స్నానమా చరించి స్వామి వారిని దర్శించు కున్నారు. స్వామి అమ్మ వార్లకు భక్తులు తలనీలాలు సమర్పిం చారు. ఉదయం నుండే భక్తులు స్వామి అమ్మ వార్ల దర్శనానికి నిలుచు న్నారు. శనివారం అందునా ఏకాదశి పర్వదినం కావడంతో భక్త అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్ల ను దర్శించుకు న్నారు. స్వామి అమ్మవార దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఈరోజు స్వామి వారిని దాదాపు 30 వేల మంది భక్తులు దర్శించు కున్నట్టు దేవస్థానం అధికారు లు తెలిపారు.

## తహసిల్దార్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పరీక్ష కేంద్రాల సందర్శన

రాజాపేట, మార్చి 14 ప్రభాతవార్త

మొదటిరోజు శనివారం రాజాపేట మండలంలోని మూడు ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ వల్లపు ప్రదీప్, ఆర్ఐ నర్సింలు బృందం , ఫ్లయింగ్ స్క్వాడ్ శరత్ యామిని బృందం వేరువేరుగా ఆకస్మికంగా సందర్శించారు. మొదటి రోజు తెలుగు పరీక్ష పరీక్షలు ప్రశాంతంగా జరిగింది . 3 సెంటర్లలో విద్యార్థులు 100 హాజరు అయ్యారు. పీఎం శ్రీ రాజాపేట కేంద్రం లో 188 మంది విద్యార్థులు, రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల కేంద్రం లో 152 మంది విద్యార్థులు, రఘునాథపూర్ పరీక్షా కేంద్రంలో 93 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాజాపేటలో ఇద్దరు సీ. ఎస్. డబ్ల్యూ. ఎన్. విద్యార్థులకు ఈ సబ్జెక్ట్ లో మినహాయింపు కలదు. మండల తహసీల్దార్ మూడు పరీక్షా కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ కూడా మూడు పరీక్షా కేంద్రాలను సందర్శించి సంతృప్తి చెందారు. వారిరువురి వెంట ఎంఈఓ చందా రమేష్ వున్నారు .. ఆయా కేంద్రాలలో గల పరీక్ష చీఫ్ సూపరిండెంట్ లు తడ్క రాజు , కె. మనోజ్ కుమార్, జే. ప్రభాకర్ లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ బి. వసంత, ఎస్. విజయలక్ష్మి, బి. పరమేష్ లు పాల్గొన్నారు. పరీక్ష కేంద్రాలలోని వసతులను, తాగునీటి ఏర్పాటు, వైద్య సహాయక ఏర్పాట్లతోపాటు ఇతర అంశాలను తహసిల్దార్ వల్లపు ప్రదీప్ పరిశీలించారు. మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

## స్క్రైబ్ తో ఎస్ఎస్సి పరీక్షలు రాస్తున్న శ్రీరాముల అజయ్..

రాజాపేట, మార్చి 14 ప్రభాతవా

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన శ్రీరాముల అజయ్ స్క్రైబ్ సాయంతో ఎస్ఎస్సి పరీక్షలకు హాజరయ్యాడు. మానసిక వైకల్యం ఉన్న శ్రీరాముల అజయ్ అదే గ్రామానికి చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న పిడుగు నవదీప్ సాయంతో ఎస్ఎస్సి పరీక్షలకు రాస్తున్నాడు. మొదటి రోజు శనివారం తెలుగు పరీక్ష కు హాజరయ్యాడు. కురారం ఉన్నత



పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కోటిరెడ్డి ప్రోత్సా హం, ఎంఈఓ చందా రమేష్ సహకారంతో స్క్రైబ్ తో పరీక్షలు రాస్తున్నాడు. అంధుకు గాను సంబంధి త ధ్రువీకరణ పత్రాలను డీజీఈ ( డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ ) కు పంపి స్క్రైబ్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అనుమతి రావడంతో ఎస్ ఎస్ సి పరీక్షలకు శ్రీరాముల అజయ్ 9వ తరగతి చెందిన పిడుగు నవదీప్ తో కలిసి హాజరయ్యాడు. మొదటి రోజు పరీక్ష పూర్తి అయిన తర్వాత వారిద్దరిని ప్రశ్నించగా తెలుగు పరీక్ష మంచిగా రాసినట్లు చెప్పాడు. కుర్రారం ఉన్నత పాఠశాల నుండి మొత్తం 9 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలకు హాజరవుతుండగా అందులో నలుగురు అమ్మాయిలు ఐదుగురు అబ్బాయిలు ఉన్నట్లు హెచ్ ఎం తెలిపారు. గత సంవత్సరం పాముకుంట ఉన్నత పాఠశాల నుండి ఎంఈఓ చందా రమేష్ సహకారంతో ఓ విద్యార్థి స్క్రైబ్ తో పరీక్ష రాయగా ఉత్తమ మార్కులు సాధించాడు. ఈ విద్యా సంవత్సరంలో కుర్రారం గ్రామం నుండి స్క్రైబ్ తో పరీక్షలు రాయడం జరుగుతుంది.




## అన్ని చెరువులు నిండేలా చర్యలు తీసుకుంటాం : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల



యాదగిరిగుట్ట మార్చి 14 (ప్రభాతవార్త):

యాదగిరిగుట్ట పట్టణం తోపుగాని చెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పోస్తున్న సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి చెరువు నిండేలా చేసి ప్రజలకు, రైతులకు నీరు అందించేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగాని చెరువు నిండడంతో పరిసర ప్రాంతాల చెరువులు కూడా నింపేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. యాదగిరిగుట్ట నుండి వంగపల్లి, రామాజీపేట, తాళ్లగూడెం వంటి 15కు పైగా గ్రామాలకు చెరువులు నింపి నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువులు నిండడంతో రైతులకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆలేరు నియోజకవ ర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగు తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ వాణి భరత గౌడ్ కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్, టీఆర్ ఎస్ కౌన్సిలర్ సత్యనారాయణ, భరిగేమధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ద్వారా తోఫా అందజేత

రాజాపేట మార్చి 14 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ బీర్ల ఫౌండేషన్ తరఫున రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం కుటుంబాలకు తోఫా పంపిణీ కార్యక్రమాన్ని



శనివారం కొనసాగించారు. మండలంలోని పాము కుంట మధిర గ్రామమైన కాష గూడెంలోని ముస్లిం కుటుంబాలకు కానుకలను స్వయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ గ్రామ సర్పంచి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్ ఉప సర్పంచ్ షరీఫ్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని పాండు, రాజాపేట గ్రామ ఉపసర్పంచి నమిల కేదారి గౌడ్, రంగా పాండు కుల పెద్దలు ఎండీ మద్దుమ్ కరీం ఇతర నాయకులు పాల్గొని కృతజ్ఞతలు చెప్పారు.

## విశ్వకర్మ యోజన పథకం ద్వారా కుమ్మరి సారి అందజేత.

రాజాపేట మార్చి 14 ప్రభాతవా

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద రాజాపేట గ్రామానికి చెందిన నాగపూరి ప్రవీణ్ కి స్థానిక సర్పంచ్ కోయ మధు శనివారం విద్యుత్తుతో నడిచే కుమ్మరి సారి కిట్టుని అందజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సర్పంచ్ కోయ మధు మాట్లాడుతూ యువత ఉపాధి పొందడానికి విశ్వకర్మ పథకం ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,అదేవిధంగా ముద్ర లోన్లు కూడా వినియోగించుకొని స్వయం ఉపాధి పొందాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్, చెలమ లపల్లి లక్ష్మణ్, చిగుళ్ల బీరయ్య,మేక సిద్దులు,దొంతి రమేష్, సాధన బోయిన విగ్నేష్, మొహ్మద్ కాజ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న టి యు సి ఐ రాజకీయ శిక్షణా తరగతులు

**సూర్యాపేట టౌన్, మార్చి 14, ప్రభాతవార్త:**
రెండు రోజులపాటు జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు.సి ఐ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఈరోజు సూర్యాపేటలో ప్రారంభమైనవి.టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్యం అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ అమరులకు నివాళి సందేశాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా టీయుసీఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ ప్రారంభోపన్యాసం చేస్తూ కేంద్రంలోని ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఖండిస్తున్నామన్నారు. మూడవ ప్రపంచ దేశాలపై గుత్తాధిపత్యం కోసం అమెరికా చేస్తున్న కుట్రలకు మోడీ సర్కార్ వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు.మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు.అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. విబిజి రామ్ జి పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్



చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, రాజన్న, రామయ్య, హన్మేష్, వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ముత్తెన్న, యాకుబ్ షావలి, ప్రవీణ్ రాష్ట్ర కోశాధికారి కిరణ్,రాష్ట్ర నాయకులు రాజేశ్వర్, సుధాకర్, రాము, మధుసూదన్, పుల్లన్న, నరసింహ, రామ్ లక్ష్మణ్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొడ్డలి నర్సన్న, సయ్యద్ హుస్సేన్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక నర్సరిని సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్యాపేట టౌన్, మార్చి 14, ప్రభాతవార్త:**
ప్రజాపాలన పట్టణ ప్రణాళిక లో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్లోక స్కూల్ సమీపంలో గల మున్సిపాలిటీ నర్సరీని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది శనివారం ఉదయం సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కల గురించి మున్సిపల్ సిబ్బంది ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ జూన్ నెల నుంచి ఇంటింటికి మున్సిపాలిటీ ద్వారా పూలు, పండ్ల మొక్కలు సరఫరా చేస్తామని అన్నారు. నర్సరీలో మొక్కల్ని జాగ్రత్తగా పెంచాలని సూచించారు. ప్రజలు మొక్కలను తమ ఇంటి ఆవరణలో పెంచుకోవాలని, ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని ఆమె అన్నారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం ఒక లక్ష 81 వేల మొక్కలు పెంచుతున్నామని,



ఇంకా తొమ్మిది నర్సరీ లలో మూడు లక్షల వరకు మొక్కలను పెంచుతామని తెలిపారు. జూన్ నెలలో ప్రారంభమయ్యే వర్షాకాలంలో ఈ మొక్కలను ప్రజలకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి , వార్డు కౌన్సిలర్ తస్వీర్ హుస్సేన్, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టిపివో సోమయ్య, ఏఈ రాజిరెడ్డి, శివప్రసాద్ , వసీమ్,తదితరులు పాల్గొన్నారు

# మండలంలో ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు

**జాజిరెడ్డిగూడెం మార్చి 14 (ప్రభాత వార్త):**



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం మండలంలో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో అర్వపల్లి జడ్పిహెచ్ఎస్, జాజిరెడ్డిగూడెం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు.కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య విద్యార్థులు పరీక్షలను ప్రశాంతంగా రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భద్రతా చర్యలు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అధికారులు కూడా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పర్యవేక్షి ంచారు.

# మండలంలో నేడు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పర్యటన

**మోతె, మార్చి 14 ప్రభాతవార్త..**



.కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదివారం మోతె మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సూర్యాపేట లోని జే ఫంక్షన్ హాల్ లో మామిళ్ల గూడెం మాజీ ఎంపిటిసి గుండెపురి వెంకన్న మనవరాల్ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరవుతారని ,అనంతరం నేరడవాయి, గోపతండా, గోల్ తండా, బుర్కచర్ల, మేకలపాటి తండా, సిరికొండ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని, సాయంత్రం రాఘవపురం ఎక్స్ రోడ్ వద్ద కోల రవి నిర్మించిన నూతన మినీ ఫంక్షన్ హాల్ ను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని,ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

## సూర్యాపేట వార్త



# ఈదుల పరే తండకు స్వాగత ఆర్చి నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

**తిరుమలగిరి మార్చి 14 ప్రభాతవార్త.**



సూర్యాపేట టు జనగాం జిల్లా తిరుమలగిరి ప్రారంభసరిహద్దు వద్ద తిరుమలగిరి పట్టణ స్వాగత ముఖద్వా రం నిర్మాణం చేయాలనిసూర్యాపేట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్యా కుమార్ నాయక్, తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ కు వినోద్ పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిర్మాణం కోరకు టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో రూ.2500 లక్షల రూపాయల నిధుల ద్వారా పట్టణ స్వాగత ముఖ ద్వారం నిర్మాణం కోరకు 2023 వ సంవత్సరంలో శంఖుస్థాపన చేయడం జరిగిందని వారన్నారు కావున ఇప్పటికి మూడు సంవత్సరాలు పూర్తికావస్తుంది ఇప్పటి వరకు దీని నిర్మాణ పనులు ప్రారంభించడం లేదు కనుక వెంటనే పనులు ప్రారంభించి వారు వినతిపత్రంలో కోరారు. ఆయన వెంట భూక్యా మాల్సూర్, గణేష్,మహేష్ తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ ని అందరి సహకారంతో అభివృద్ధి చేద్దాం

**తిరుమలగిరి మార్చి 14. ప్రభాతవార్త.**



99రోజుల కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం నాడు 11 వార్డ్ లో ఉన్నటువంటి మురికి కాలువలను క్లీన్ క్లీన్ చేసి అనంతరం , పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది స్వీపింగ్ చేయించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రఘునందన్ రెడ్డి , వైస్ చైర్ పర్సన్ ఏమోజు గోవిందమ్మ రవీందర్ మరియు వార్డ్ కౌన్సిలర్ కందుకూరి గీతా బాబు , భూక్య యాకుబ్ సంకెపల్లి జ్యోతి వార్డు సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సానిటరీ ఇన్స్పెక్టర్ శోభ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అఖిల, వార్డ్ ఆఫీసర్స్ నికిత, సోమయ్య, మన్సూర్ , సందీప్ మరియు మెప్మ సిబ్బంది లక్షి ్మ ,విజయ ,పద్మ, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద నేషేద ఆజ్ఞలు 144 సెక్షన్ అమలు

**సూర్యాపేట, మార్చి 14, ప్రభాతవార్త:**
10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి జిల్లా కేంద్రంలో కాకతీయ హై స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాల నందు పరీక్షా కేంద్రాలను ఎస్పి నరసింహ ఐపీఎస్ పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, పరీక్షా సరళిని పరిశీలించి విధులు నిర్వహిస్తున్న ఎగ్జామినేషన్ సెంటర్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. పరీక్షా కేంద్రాల వద్ద నేషేద ఆజ్ఞలు 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపినారు. పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ ప్రశాంతంగా పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. నిషేధ ఆజ్ఞలు ఉన్నందున పరీక్ష కేంద్ర పరిసరాల్లో లౌడ్ స్పీకర్లు, మైకులు, వాహన హరన్ లు ఉపయోగించరాదని కోరారు, జిరాక్స్ సెంటర్స్, ఇంటర్నెట్కేంద్రాలు,మూసివేయాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురవకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షలు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి అని కోరారు. వాహన పరిమితికి మించి ఎక్కువ మంది విద్యార్థులను వాహనాల్లో తరలించవద్దు అని కోరారు.ఎస్పి వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పట్టణ ఎస్ఐ లు ఐలయ్య, శివ తేజ, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఎగ్జామినేషన్ సిబ్బంది ఉన్నారు.



# సిపిఎస్ రద్దే లక్ష్యం.. ఉద్యోగులు ఏకం కావాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**









యాదాద్రి భువనగిరి జిల్లాలో కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగుల సంఘం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే ప్రధాన లక్ష ్యంగా సంఘం పనిచేస్తుందని నూతన నాయకత్వం స్పష్టం చేసింది.సంఘంపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్‌లకు జిల్లా కమిటీ తరఫున నూతన కార్యవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.జిల్లా నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా చామల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా దొడ్డి రవి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా సురేష్, అనుబంధ అధ్యక్షుడిగా శశి ఎంపికయ్యారు. పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఏకం చేసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. .ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి లక్షలాది ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాలకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల బాధ్యులు చింతపండు విజయ్ కుమార్‌తో పాటు జిల్లాలోని పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ ఎస్ సి తెలుగు పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 13 మంది గైరాజర్.

**సూర్యాపేట, మార్చి 14 (ప్రభాత వార్త) :**

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ఉదయం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి.శనివారం నిర్వహించిన తెలుగు మొదటి పేపర్‌కు సంబంధించి అన్ని పరీక్షా కేంద్రాలలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష జరిగింది. సూర్యాపేట జిల్లాలోని 69 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 12,355 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 12,342 మంది హాజరయ్యారు. 13 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు, ఇది 99.89!! హాజరు శాతం విద్యార్థులు హాజరయ్యారు. అలాగే, ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన 3 విద్యార్థులు గైర్హాజరయ్యారు.పరీక్షల పర్యవేక్షణ కోసం నాలుగు స్క్వాడ్ బృందాలను నియమించారు. జిల్లా విద్యాశాఖాధికారి (7), జాయింట్ కలెక్టర్ (2), పరీక్షల విభాగం అధికారులు (3) సహా మొత్తం 37 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా స్థాయి పర్యవేక్షకులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్షలు ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. పరీక్షల



నిర్వహణలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని, మొత్తం ప్రక్రియ సజావుగా సాగిందని అధికారులు తెలియజేశారు. మిగిలిన పరీక్షలు కూడా ఇదే పద్ధతిలో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.చివ్వెంలలో తెలుగు పరీక్షకు ఇద్దరు గైర్హాజరు.పదవ తరగతి మొదటి రోజు తెలుగు పరీక్షకు చివ్వెంల మండల కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు గైర్ హాజర్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి కళారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చివ్వెంల మండల పరిధిలోని మూడు పరీక్ష కేంద్రాలలో 559 మంది విద్యార్థులకు గాను 557 మంది హాజరయ్యారని తెలిపారు. మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ లో 175 మంది విద్యార్థులు హాజరయ్యారని, కూడ కూడ జడ్పీహెచ్ఎస్ లో 260 మంది విద్యార్థులకు గాను 258 మంది హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని, తిరుమలగిరి జడ్పిహెచ్ఎస్ లో122 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. జడ్.పి.హెచ్.ఎస్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన వార్డు సభ్యుడు

**నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 14నార్కెట్‌పల్లి**



పట్టణంలోని బీసీ కాలనీలో ఇటీవల మరణించిన జాల హేమలత కుటుంబ సభ్యులను 7వ వార్డు సభ్యుడు జిల్లా మహేష్ పరామర్శించారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తూ ఆయన 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా మహేష్ మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తోడుగా ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, భవిష్యత్తులో కూడా ఎల్లప్పుడూ తమకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాల లింగయ్య, జిల్లా యాదయ్య, బుడ్డా రాములు, లింగాల దేవేందర్, జాల శివ, మంద శ్రవణ్, జిల్లా చిన్నా, మంద నవీన్, మంద మనోజ్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# మాజీ సర్పంచ్ మట్టయ్య మృతి పట్ల పలువురి సంతాపం

**త్రిపురారం, మార్చి 14. ప్రభాతవార్త:.**

త్రిపురారం మాజీ సర్పంచ్ మేడారం మట్టయ్య శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. 2001 నుండి 2026 వరకు సర్పంచ్ గా పనిచేసిన మట్టయ్య మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక సర్పంచిబై రం లక్ష్మీ ్మ కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానావత్ భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ధూళిపాల రామచంద్రయ్య, ఆలంపల్లి జానయ్య, అనుములవెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కసిరెడ్డి నరేష్, మజ్జిగ పు వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

# గ్యాస్ సిలిండర్ బుకింగ్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్యాపేట, మార్చి 14, ప్రభాతవార్త:**



గ్యాస్ సిలిండర్ బుకింగ్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గఅన్నారు . నకిలీ వాట్సాప్ ఎస్ఎంఎస్ లింకులు, తక్షణ డెలివరీ ఆశ చూపి అడ్వాన్స్ డబ్బులు అడగడం, కేవైసీ అప్‌డేట్ పేరుతో ఓటిపి అడగడం వంటివి మోసపూరిత చర్యలలో నేరగాళ్ళు నేరాలకు పాల్పడు తున్నారని పేర్కొన్నారు. అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలి, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గ్యాస్ కొరత ఉందని, వెంటనే బుక్ చేసుకోండి" అని వచ్చే సందేశాలు లేదా వాట్సాప్ లింక్‌లను నమ్మవద్దని, ఇవి వ్యక్తిగత వివరాలను, డబ్బును దొంగిలించడానికి పన్నే పన్నాగంగా గ్రహించాలన్నారు. అదేవిదంగా గ్యాస్ సిలిండర్ డెలివరీకి ముందు ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ పేమెంట్ చేయమని కోరితే అది మోసమని గ్రహించాలని, ఓటిపి/యూపీఐ పిన్ షేర్ చేయవద్దని, కేవైసీ అప్‌డేట్ లేదా సబ్సిడీ పేరుతో ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి, బ్యాంక్ వివరాలు, లేదా యూపీఐ పిన్ అడిగితేఅస్సలు,చెప్పకూడదన్నారు.గ్యాస్ సిలిండర్‌ను అధికారిక మొబైల్ యాప్‌లు, ఏజెన్సీ వెబ్‌సైట్‌ల ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలన్నారు.తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,ఒకవేళ మోసపోతే, వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని, సైబర్,క్రైమ్‌రిపోర్ట్ ,చేయాలన్నారు.

## చౌటుప్పల్ వార్త



# జిల్లాలో సంక్షేమ హాస్టళ్లలో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

జిల్లాలోని వివిధ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు , సిబ్బంది హాజరు నమోదు ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.జిల్లా పరిధిలో ఉన్న మొత్తం 85 సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు , అక్కడ పనిచేస్తున్న సిబ్బంది హాజరును ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, మోడల్ స్కూల్స్, కేజీబీవీ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు , సిబ్బంది తప్పనిసరిగా ఈ విధానాన్ని అనుసరించాలని సూచించారు.ఈ విధానం ద్వారా విద్యార్థుల హాజరు శాతం మరియు సిబ్బంది హాజరు నమోదును ఖచ్చితంగా ధృవీకరించడం జరుగుతుందని, దీంతో హాస్టళ్ల నిర్వహణలో పారదర్శకత పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే సంబంధిత అధికారులు, వార్డెన్లు ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం లో పాల్గొన్న బీర్ల అనిత

**ఆత్మకూర్ ఎం మార్చి 14 ప్రభాతవార్త.**



మండలంలో ఉప్పల్ పహాడ్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు లోడి లక్షీ ్మ ఇంద్రమ్మ ఇల్లు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో బీర్లా ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇల్లును ప్రారంభించారు ఈ సందర్భంగా పట్టు బట్టలు పెట్టి ఇంటి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఇల్లు కల నిజం కావడంతో ఎంతో ఆనందంగా ఉందని బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వ్యాస లక్ష్మారెడ్డి మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా ఓబీసీ సెల్ అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్ మల్లారెడ్డి వార్డ్ మెంబర్లు తీగల స్వప్న లోడి సునీత గంగాపురం పరమేష్ నాయకులు జన్నాయి కోడె నగేష్, పథకాన్ని మల్లేష్ గౌడ్ లోని శ్రీకాంత్ ఎలగందుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మరణంలోను ఇతరులకు ప్రాణదానం

**వేములపల్లి, మార్చి14ప్రభాత వార్త**



తన మరణంలోనూ, ఇతరులకు వెలుగు నివ్వాలన్న విశాల హృదయుడు, వేములపల్లి మండల కేంద్రం లోని క్యాంపు కాలనికి చెందిన మల్లికంటి వెంకటయ్య,ఇటీవల అనారోగ్యం తో హైదరాబాద్ లోని కామినేని ఆసుపత్రి లో చేరి ,వైద్య పరీక్షల అనంతరం బ్రెయిన్ డెడ్ అయ్యిందని నిర్ధారణ కావడ ంతో,కుటుంబ సభ్యుల సహకారంతో, మరణానంతరంతన అవయవాలను దానం చేయాలనీ,హైదరాబాద్ లోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి కి, తన కిడ్నీ, లివర్, కండ్లను డొనేట్ చేసి మరణం లోను,మరొకరికి వెలుగవ్వాలనే విశాల హృదయంతో,అవయవ దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన మృతుడికి బంధువులు, కుటుంబ సభ్యులు కన్నీటి నివాళులర్పించారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

**నేరేడుచర్ల మార్చ్ 14 ప్రభాతవార్త**



జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను నియోజకవర్గం ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నేరడిచర్లలోఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద కేక్ కట్ చేసి ,కార్మికులకు, విద్యార్థులకు, ప్రజలకు బిర్యానీ పంపిణీ చేశారు, అనంతరం సరికొప్పుల నాగేశ్వర రావు 14వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూజనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13 సంవత్సరం లోకి అడుగు పెట్టిందన్నారు. గత ఎన్నికలలో పవన్ కళ్యాణ్ 100 శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించి ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు అని అన్నారు. అదే విధంగా తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కూడా నేరేడుచర్ల నుండే విజయం సాధించారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ లో అధికారం దిశగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్రరాజు శ్రీను, అనిల్ నాయుడు, లింగయ్య, సాయి, చరణ్, రాకేష్ నాయుడు, గంట సైదులు, నరేందర్, పండు, అఖిల్, గణేష్, వినయ్, భార్గవ్, బద్రి, నజీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు ముదిరాజుల రూ 12,600 లు ఆర్థిక సహాయం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 14, ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ మున్సిపాలిటీ లోని 25 వ వార్డ్ సీతారామ నగర్ కాలనీకి చెందిన ముదిరాజ్ పేద వృద్ధ మహిళ బుడిగ సావిత్రమ్మ అనా రోగ్యంతో, ఆర్థిక సమస్యలతో బాధపడు తున్న విషయం తెలిసి అదే కాలనీకి చెందిన ముదిరాజు సామాజిక వర్గ ఆత్మీ య సభ్యులు అందరూ కలిసి రూ 12, 600 ల నగదు తో పాటు 50 కేజీల బి య్యాన్ని ఆమెకు శనివారం అందజేశారు తోటి వారు ఆపదలో ఉంటే స్పందించ డానికి అందరూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భం గా పలువురు ముదిరాజు యువకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ములకలపల్లి శ్రీను, కొత్తపల్లి శ్రీను శ్రీబుడిగ సత్యం, సోమేశ్వరరావు, వెంక టకృష్ణ, లక్ష్మీ నారాయణ, దొంతర శ్రీను, ఆంజనేయులు, ఆడెపు బద్రి, శీలం సైదు లు లింగన బోయిన అంజి, తురక నాగే శ్వరరావు, సిహెచ్ వెంకటేష్, మామిడి సత్య నారాయణ, ములకలపల్లి నరసిం హారావు, కర్నె జగన్ ,ములకలపల్లి ఏడు కొండలు, బి సతీష్, వీర్ల నరసింహారావు, కోల సూరమ్మ, ములకలపల్లి భీమేష్, పిల్లి మంగమ్మ, దుంపల ఉప్పల య్య, ములకలపల్లి ఉపేందర్ చొప్పెర నవీన్ ఈద నరసింహారావు, కన్నెబోయిన నరసింహారావు, గణ పారపు సైదులు, తురక రమేశ్, ములకలపల్లి రాము పాల్గొన్నారు

## సింగారం పుల్లయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 14, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డ్ శ్రీ నగర్ కాలనీకి చెందిన స్థానికుడు సింగారం పుల్లయ్య ఆధ్వర్యం లో మీర్ తాహెర్ అలీ మస్జీద్ లో పవిత్ర మైన రంజాన్ మాస ఉపవాస దీక్షల సందర్భంగా కుల మతాలకు అతీతంగా ఉపవాస దీక్షలు ఉంటున్న ముస్లిం సోద రులకు శనివారం ఫ్రూట్స్ దావత్ ఏర్పా టు చేసారు. ఈ సందర్భం గా పుల్లయ్య మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సహనం, సేవా భావానికి, ఐక్యతకు ప్రతీక అన్నారు. మైనారిటీ నాయకులు యం.డీ అజీ జ్ పాష, షేక్ మన్సూ ర్ అలీలు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అంద రూ కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ము స్లీం పెద్దలు, యువకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి



**గరిడేపల్లి, మార్చి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మంజూరైన ఐదు లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ నందిపాటి కవితా జానయ్య తో కలిసి శుక్రవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర గొర్ల మదార్, వార్డు సభ్యులు పోటు సైదులు, పోలే స్వామి, గౌతమి, సరిత, మాజీ సర్పంచులు ఎడవెల్లి చంద్రారెడ్డి, రెడబోతు సత్యవతి వెంకటరెడ్డి, గుణగంటి బిక్షం, బత్తిని అంజయ్య, గుర్రం చిన్న నర్సిరెడ్డి, ఎడవెల్లి బాల సైదులు, బిజ్జాల వెంకటేశ్వర్లు, గుర్రం శ్రీనివాసరెడ్డి, నందిపాటి వినోద్, రామకృష్ణ, వెంకన్న, నర్సిరెడ్డి, సైదులు, శ్రీకాంత్, గోపిరెడ్డి, నర్సిరెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సిలిండర్లు బ్లాక్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు

**: ఎస్ ఐ చలికంటి నరేష్**

**గరిడేపల్లి, మార్చి 14, ప్రభాతవార్త :**



గరుడేపల్లి మండలంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధికంగా వంట గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ గోదామును ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గృహ అవసరాలకు వినియోగించి గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ వ్యాపార కేంద్రాల అవసరాలకు విక్రయించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. కొంతమంది సామాజిక మాధ్యమాల్లో గ్యాస్ కొరత అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. అటువంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్లో విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై నరేష్ తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**గరిడేపల్లి, మార్చి 14, ప్రభాతవార్త :**

గరిడేపల్లి మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. గరిడేపల్లి జడ్పీ హైస్కూల్‌లో మొత్తం 130 మంది విద్యార్థులకు గాను 130 మంది హాజరయ్యారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో 107 మంది విద్యార్థులకు గాను 107 మంది పరీక్ష రాశారని మండల విద్యాధికారి చత్రు నాయక్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మండలంలోని పరీక్షా కేంద్రాలను సందర్శించారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**హుజూర్ నగర్ రూరల్ , మార్చి 14 ,ప్రభాతవార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన



ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ మేడి సునీత రమణ ప్రారంభించారు. ఈ శిబిరం నందు జనరల్ మెడిసిన్, స్త్రీల, దంతా, ఎముకలు, కంటి, చిన్నపిల్లల వైద్య నిపుణుల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వచ్చినటువంటి రోగులను పరీక్షించి అవసరమైనటువంటి మందులను అందించడంతో పాటు శాస్త్ర చికిత్సలు అవసరమైన వారిని సూర్యాపేట జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేసినట్టు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 215 మంది రోగులు హాజరైనట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చలమల సతీష్ ,రాఘవయ్య ,సిహెచ్ఓ పద్మ సూపర్వైజర్ పద్మ , ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ ,ఆరోగ్య సిబ్బంది ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామి వారికి ఘనంగా సహస్రనామ ఫల పుష్పార్చన..

**హుజూర్ నగర్ రూరల్ ,మార్చి 14 ,ప్రభాతవార్త**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం బహుళ ఏకాదశి సందర్భంగా శనివారం స్వామి వారికి సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాన్ని కొత్త శ్రీనివాసరావు, శైలజ దంపతులు, అన్నదాన కార్యక్రమాన్ని మిర్యాలగూడ చెందిన ఓరుగంటి విజయ ప్రకాష్, రాధిక దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, యరగాని బిక్షం, యరగాని గురవయ్య, కొత్తా ప్రవీణ్ కుమార్, కొత్తా రవి, గడ్డం నాగయ్య, బాలబోయిన వెంకన్న, లక్ష్మి నారాయణ, శ్రియ, శ్రీజ, లక్ష్మయ్య , సరస్వతి, గోవిందరావు ,మహాలక్ష్మి, రాచమళ్ళ వెంకటయ్య, పుష్పలత ,మంత్రిప్రగడ లీలావతి, లక్ష్మి, పుష్ప ,అనసూర్య ,ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, వై రమేష్, వై ఉపేందర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాసవి భవన్ నిర్మాణంపై సన్నాహక సమావేశం

**నేరేడుచర్ల మార్చి 14 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లో గల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంచిరచర ఆస్తులను వాసవి భవన్ ట్రస్ట్ కు రిజిస్ట్రేషన్ అయి బదిలీ కాగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం , వాసవి భవన్ నిర్మాణం చేపట్టడం కోసం శనివారం సాయంత్రం స్థానిక ఆర్యవైశ్య ప్రముఖుల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సమావేశంలో ఆర్యవైశ్య ప్రముఖులుచెరుకు పాండు, రాచకొండ అంజయ్య, తాలూరి లక్ష్మీనారాయణ, పోలిశెట్టి ఈశ్వరయ్య. రాచకొండ రామ్ మోహన్ రావు, పోలా విశ్వనాథం, విరమళ్ల సత్యనారాయణ, పాల్వాయి కృష్ణమూర్తి, గరిణె ప్రసాద్ ,రాచకొండ శ్రీనివాస్ రావు, టి ఎన్ స్వామి, గొళ్లసుధాకర్ , పోలిశెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి సైదయ్య , గెల్లి శ్రీనివాసరావు ,నీలారామ్మూర్తి, పోలిశెట్టి వినయ్, రాచకొండ శ్రవణ్, భువనగిరి అంజయ్య ,నీలా శ్రీనివాస్, ఊటుకూరునటరాజ్ ,ఉప్పల పుల్లయ్య, జూలూరి అశోక్ ,గుంటూరు శ్రీనివాస్ ,తడకమళ్ల పరమేశం, వెంపటి జానకి రామయ్య, దేవర్శెట్టి నాగేశ్వరరావు, గెల్లి యోగానందం, చందా కిషన్ ,ఉప్పల జగన్ తదితరులు పాల్గొన్నారు

# రైతులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

**తుర్కపల్లి ,మార్చి 14 ప్రభాతవార్త**



రైతుల ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సరియైన వ్యవసాయ విద్యుత్ సరఫరా అందడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీని అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. అనేక గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉందని దీనివల్ల రైతుల మోటర్లు తరచూ కాలిపోతున్నాయని అన్నారు. అప్పుడు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఇది పెద్ద ఆర్థిక భారంగా మారింది అన్నారు అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా బోర్లు నడవక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు ప్రభుత్వ వెంటనే స్పందించి రైతులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని అన్నారు. లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించి కాలిపోయిన ట్రాన్స్ఫారం తక్షణమే మార్చాలని డిమాండ్ చేశారు కాలిపోయిన రైతు మోటార్లకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ బానోతు శంకర్ నాయక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్ ,సీనియర్ నాయకులు ధ్యాన బోయిన సత్యనారాయణ ,పాముల రామచంద్రం , మోత్కుపల్లి బిక్షపతి, యువమోర్చ జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఆకుల భాస్కర్ ,ఆకుల శ్రీను ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు చిలుకూరి రమేష్ బర్మా జహంగీర్ రేఖల బాలరాజు, రమేష్ నాయక్ వల్లపు ప్రసాద్ గుగులోతు మోహన్ నాయక్ ,కందోజు బాల చారి, బ్రహ్మచారి, మహేష్ ,శ్రీరాములు పాల్గొన్నారు

# షాపుల ముందు ఉన్న బోర్డులపై మున్సిపల్ అధికారుల పరిశీలన



**ఆలేరు, మార్చి 14, ప్రభాతవార్త :**

మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల ముందు ఏర్పాటు చేసిన బోర్డులను మున్సిపల్ అధికారులు శనివారం పరిశీలించారు. వాహనదారులు, పాదచారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. షాపుల యజమానులు రోడ్డుకు అడ్డుగా ఎటువంటి బోర్డులు ఏర్పాటు చేయకుండా ఉండాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ బి. జగన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు పి. ప్రసాద్, ఏ. శివతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక రక్షణ అంశాలపై అవగాహన

**నడిగూడెం, మార్చి 14, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా శనివారం నడిగూడెం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సామాజిక రక్షణ అంశాల పట్ల స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ 99 రోజుల కార్యచరణ కార్యక్రమాలలో పోలీస్ శాఖ తరపున ప్రజలకు రక్షణ అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరిస్తున్నట్లు తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ప్రమాదాలకు అడ్డంకులను గమనించాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలని అన్నారు. తప్పుడు మార్గంలో వాహనాలు నడపడం తో ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలియజేశారు.. ప్రజలు రోడ్డు నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని ప్రతి ఒక్కరు సురక్షిత గమ్యం చేరుకోవాలని కోరారు. అలాగే సైబర్ మోసాలను నివారించాలంటే అవగాహన అప్రమత్తత కలిగి ఉండాలని అపరిచితులకు వ్యక్తిగత సమాచారాన్ని ఫోటోలను ఇవ్వకూడదని కోరారు. బహుమతులు ఉన్నాయి ఉచితాలు ఉన్నాయి అంటే అత్యాశకు పోతే ఆర్థిక నష్టం తప్పదని గుర్తు చేశారు. మహిళలు పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని వేధింపులకు గురవకుండా ఉండడాలంటే ధైర్యంగా ఫిర్యాదులు చేయాలని అన్నారు. డ్రగ్స్ మత్తులో ప్రజలు యువత అనారోగ్యం పాలవుతున్నారని మత్తు వల్ల ఏం చేస్తున్నామో తెలియని స్థితిలో నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు డ్రగ్స్ నిర్మూలించడానికి ప్రజలు పోలీస్ తో భాగస్వామ్యమై డ్రగ్స్ గంజాయి లాంటి వాటి గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాడిన న్యాయవాదిని కలిసిన రాజపేట ఉద్యమకారులు.

**.రాజపేట మార్చి: 14 ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారుల పక్షాన వాదించి హైకోర్టులో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ ఇచ్చుటకోసం హైకోర్టులో వాదించి జడ్జి ద్వారా తీర్పు చెప్పించిన తెలంగాణ ఉద్యమ కారుడు తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ జి కరుణాకర్ రెడ్డి ని హైదరాబాదు ప్రెస్ క్లబ్ లో శనివారం రాజపేట మండల తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్ష ఉపాధ్యక్షులు మారోజుకుమారస్వామి పెంట సత్యనారాయణ లు మర్యాదపూర్వకంగా కలిశారు.

# పంచాయితీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త**





గ్రామపంచాయితీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని పినపాక గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామపంచాయితీ సర్పంచ్‌లు చేసిన పనికి డబ్బులివ్వకుండా పంచాయితీలను అప్పుల ఊబిలోకి నెట్టారని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్పంచ్‌లకు ఎన్నికలు నిర్వహించి, నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా పినపాకలో చేపట్టిన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. సర్పంచ్ గుర్రం శ్రీను ప్రణాళికాబద్ధంగా పంచాయితీ అభివృద్ధికి నిధులు సేకరించడంలో విజయవంతమవుతున్నారని అవకాశాలను బట్టి నిధులు సమీకరించుకోవడం అభినందనీయం అని కొనియాడుతూ తమను పట్టుబట్టి రోడ్ల అభివృద్ధికి నిధులు సమకూర్చుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి ఇంటికి వెళ్ళి ఆప్యాయంగా ఎత్తుకుని ఎమ్మెల్యే ఆశీస్సులందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ.శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, కల్లూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాగం నీరజా చౌదరి, నాయకులు కాపా సుధాకర్, గుర్రం నాగేశ్వరరావు, దుండేటి వీరారెడ్డి, గుజ్జర్లపూడి చింటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**తుర్కపల్లి మార్చి 14 ప్రభాతవార్త**



తుర్కపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాంపూర్ తండా లోని మోడల్ స్కూల్లో పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రారంభం అయి నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 183 మంది విద్యార్థులకు 182 మంది హాజరైనట్లు తెలిపారు. మోడల్ స్కూల్లో 213 మందికి 212 మంది హాజరైనట్టు ఒకరు ఆబ్సెంట్ ఎంఈఓ మంజూషా రాణి తెలిపారు

# నాణ్యత లేకుండా రోడ్లు వేస్తే సహించేది లేదు

**తుర్కపల్లి ,మార్చి 14 ప్రభాతవా ర్త**



తుర్కపల్లిలో సీసీ రోడ్డుకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ.15 లక్షలు మంజూరు అయ్యాయి. ే ఆ రోడ్డును నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మిస్తున్నారని ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ అన్నారు. ప్రజల పన్నుల డబ్బుతో చేసే పనులు నాణ్యతతో చేయాలని, లేకపోతే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విషయంపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఏఈ చక్రధర్‌కు ఫోన్ చేసినప్పటికీ ఆయన స్పందించడం లేదని ఉపసర్పంచ్ తెలిపారు. వెంటనే పనులను పరిశీలించి నాణ్యతతో రోడ్డును నిర్మించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల తరఫున ఆందోళనకు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించండి

**తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త**




అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించి, గ్యాస్ సరఫరాపై గందరగోళాన్ని తొలగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. శనివారం తల్లాడలో కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ శాఖ సమావేశంలో భారతి మాట్లాడుతూ అమెరికా పెట్రోల్ ఉత్పత్తులను తమ ఆధీనంలోకి తెచ్చుకోవడం కోసం ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య యుద్ధాన్ని సృష్టించిందని అన్నారు. అమెరికా ఊహించిన దానికి భిన్నంగా ఇరాన్ దాడిని ఎదుర్కొని వ్యూహాత్మక ప్రతి దాడి చేస్తుందన్నారు. ఇప్పటికైనా యుద్ధాన్ని ఆపేందుకు అమెరికాకు వ్యతిరేకంగా పనిచేసే భారత్ ప్రజలపై గ్యాస్, వ్యవసాయ దిగుమతులపై ప్రభావం పడకుండా ఇరాన్‌కు మద్దతు తెలపాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, నన్నేసాహెబ్, కట్ట దుర్గారావు, మేడి భిక్షం, పారసాని వెంకటయ్య, చావ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

